


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





Voice of the leader

తెలుగుప్రజల ఆత్మగౌరవం కోసం పొట్టి శ్రీరాములు గారు చేసిన త్యాగం అనితర సాధ్యం. ఆంధ్రులు అభివృద్ధిని సాధించి దేశంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టినప్పుడే శ్రీరాములుగారి ఆత్మార్పణకు విలువ చేకూరుతుంది. శ్రీరాములు గారి జయంతి సందర్భంగా ఆ అమరజీవి స్మృతికి నివాళులు

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# 'అధికార' అంతానికి ఆరంభమిదే!



అధికారపార్టీ కొమ్ములు విరిచిన పట్టభద్రులు

భారీగా బరితెగించినా అత్తెసరు ఓట్లేనా?

సిఎం సొంత జిల్లాలోనూ చెమటోడుస్తున్న వైసీపీ అభ్యర్థి

ఉక్రోషం పట్టలేకే ఉత్తరాంధ్రలో అర్థంలేని ఆంక్షలు

అనంతపురం లెక్కింపు కేంద్రంలోకి నకిలీ ఏజంట్లు చొరబాటు

పోస్టల్ బ్యాలెట్‌లో భారీగా చెల్లని ఓట్లు ప్రభుత్వ వ్యతిరేకతకు సంకేతమే!

శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలు అధికార పార్టీ 'అహం' కు బ్రేక్ వేశాయి. విచ్చలవిడి, అధికార దుర్వినియోగం, అక్రమాలు, దౌర్జన్యాలు చేసినప్పటికీ అధికార పార్టీకి ఆశాభంగమే అయింది. విద్యావంతులు అధికార పార్టీ కొమ్ములు విరిచేశారు. పట్టభద్రులుతో పాటు ఈ ఎన్నికలలో కీలకపాత్ర పోషించిన ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల తీర్పు అధికార పార్టీకి వ్యతిరేకంగా వున్నట్టు స్పష్టమయింది. తుది ఫలితాలు శుక్రవారం వెల్లడయ్యే అవకాశం ఉంది. గురువారం అర్ధరాత్రి ఒంటిగంట వరకు అందిన సమాచారం ఆధారంగా ఓట్ల లెక్కింపు సరళిని పరిశీలిస్తే ఉత్తరాంధ్ర, రాయలసీమ తూర్పు, నియోజకవర్గాల టిడిపి అభ్యర్థులు డాక్టర్ వేపాడ చిరంజీవిరావు, కంచర్ల శ్రీకాంత్ లు స్పష్టమైన ఆధిక్యంతో వున్నారు. చివరి రౌండ్ వరకూ ఇదే ధోరణి కొనసాగగలదని అంచనా. రాయలసీమ పశ్చిమ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మొదటి రౌండ్‌లో II లో

# ఎపిని గంజాయి రహిత రాష్ట్రంగా మారుస్తాం

- నారా లోకేష్ వెల్లడి

- వైసీపీ పాలనలో ఎక్కువ నష్టపోయింది యువతే
- పాత రీ ఇంబర్స్మెంట్ విధానం పునరుద్ధరిస్తాం
- టిడిపి అధికారంలోకి రాగానే స్వయం ఉపాధికి పెద్దపీట
- వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రోత్సాహం
- యువతతో లోకేష్ ముఖాముఖి



టిడిపి అధికారంలోకి రాగానే గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దుతామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో గంజాయి సరఫరా అంతా వైసీపీ నాయకుల ద్వారానే జరుగుతున్నదని చెప్పారు. యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం తంబళ్ళపల్లె నియోజకవర్గం మద్దయ్యగారిపల్లి విజయగణపతి ఫంక్షన్ హాల్‌లో లోకేష్ యువతతో ముఖాముఖి సంభాషించారు. ఈ సందర్భంగా అక్కడి యువత తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు, వెలిబుచ్చిన సందేహాలపై లోకేష్ వారికి వివరించారు. వైసీపీ పాలనలో అందరికంటే ఎక్కువగా యువత నష్టపోయిందని లోకేష్ చెప్పారు. ఈఏపీ గంజాయి రాజధానిగా మార్చేశారన్నారు. తంబళ్ళపల్లె ప్రజలు పాలిచ్చే అవును కాదనుకొని, తన్నే దున్నపోతును తెచ్చుకున్నారని చెప్పారు. 60వేల మెజారిటీతో గెలిచిన ఎంఎల్‌ఏ కనీసం ప్రభుత్వం కేటాయించిన డిగ్రీ కళాశాల ను సైతం పూర్తి చేయలేదని విమర్శించారు. టిడిపి వచ్చిన ఏడాదిలోనే బి కొత్తకోటలో డిగ్రీ కళాశాలను పూర్తిచేయగలమని హామీ ఇచ్చారు. ఉద్యోగాల పేరుతో జగన్ యువతను మోసం చేస్తున్నాడన్నారు. నాలుగేళ్లపాటు ఇంట్లో కూర్చుని ఇప్పుడు సమ్మిట్ అని మోసం చేస్తున్నాడని చెప్పారు. వైసీపీ నాయకుల బెదిరింపులకు భయపడి పెద్ద కంపెనీలు అన్నీ ఏపీకి బై బై చెప్పాయన్నారు. రాయలసీమకు రావలసిన రిలయన్స్, అమరరాజా III లో




ఏంటీ అంతా తుస్సేనా?

# వృద్ధిరేటు పెరిగినా ఆదాయం ఎందుకు పెరగలేదు?

బహిర్గతం చేయాలని పిఏసి ఛైర్మన్ పయ్యావుల డిమాండ్

- టిడిపి బడ్జెట్ సమయంలో జగన్ ఇదే ప్రశ్న అడిగారు
- వైసీపీ ప్రభుత్వానికి జవాబుదారీతనం లేదని కాగ్ చెప్పింది
- రెవెన్యూ లోటు రూ.1.10 లక్షల కోట్లు చేరుకున్న పెరగని కేపిటల్ ఎక్స్ పెండిచర్
- పాకిస్తాన్ పాలిటిక్స్, శ్రీలంక ఏకనామిక్స్‌లో జగన్ దిట్ట
- మీడియా సమావేశంలో బడ్జెట్ గుట్టు విప్పిన కేశవ్



గ్రోత్ రేట్ పెరిగినా, ప్రభుత్వ ఆదాయం ఎందుకు పెరగలేదో జగన్ చెప్పాలని టిడిపి సీనియర్ శాసనసభ్యులు, పి ఏ సి ఛైర్మన్ పయ్యావుల కేశవ్ డిమాండ్ చేశారు. చంద్రబాబు హయాంలో పెరిగిన గ్రోత్ రేట్ ఎంత? వచ్చిన ఆదాయం ఎంత? వైసీపీ ప్రభుత్వ హయాంలో పెరిగిన గ్రోత్ రేట్ ఎంత? వచ్చిన ఆదాయం ఎంత అనేది బహిర్గతం చేయగలరా అని కేశవ్ సవాల్ చేశారు. గ్రోత్ రేట్ పెరిగితే ఆదాయం పెరగాలని టిడిపి బడ్జెట్ III లో

చైతన్యరథం

# యువగళం-జనవాణి

# 44వ రోజు




## 16-03-2023

### కమ్మపల్లి, తంబళ్లపల్లి నియోజకవర్గం, అన్నమయ్యజిల్లా

### రంగులఖర్చులో సగం లేని కేటాయింపులతో పరిశ్రమలు ఎలా వస్తాయి?

ఈ రోజు జి.కొత్తకోట ఇందిరమ్మ కాలనీ నుంచి పాదయాత్ర ప్రారంభించాను. మద్దయ్యగారిపల్లి వద్ద భోజన విరామ సమయంలో పిట్టకథల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శాసనసభలో ప్రవేశపెడుతున్న బడ్జెట్ చూసి ఆశ్చర్యమేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ. 2,79,279.27 కోట్ల అంచనాలతో ఆయన ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో కీలకపాత్ర వహించే పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాలకు నామమాత్రపు కేటాయింపులు కూడా లేవు. ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ విభాగానికి గత ఏడాది (2023-23) బడ్జెట్లో రూ.2598.76గా చూపి రివైజ్డ్ బడ్జెట్‌లో రూ. 793.8 కోట్లకు కుదించారు. ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ కు గత ఏడాది బడ్జెట్ లో రూ.1292.53 చూపించి రివైజ్డ్ బడ్జెట్‌లో రూ. 702.16 కోట్లకు తగ్గించారు. ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్ కు రూ.212.13 కోట్లు చూపి సవరించిన బడ్జెట్ లో రూ.176.4 కోట్లకు కుదించారు. కడప ఉక్కు కర్మాగారాన్ని రూ.10వేల కోట్లతో నిర్మిస్తామని ముఖ్యమంత్రి ఆనాడు ప్రగల్భాలు పలకగా, నేడు అది రూ.3,300 కోట్లకు తగ్గిపోయింది. కనీసం ఆ ప్రాంతంలో కంపచెట్లు కొట్టడానికి కూడా ఈసారి బడ్జెట్ లో నిధులు కేటాయించలేదు. జగన్మోహన్ రెడ్డి స్కూలు భవనాలకు రంగులువేసి, కోర్టు చీవాట్లతో చెరిపేసినందుకు అయిన ఖర్చు రూ.3వేల కోట్లు కాగా, రాష్ట్రంలో గతఏడాది పరిశ్రమలు, పెట్టుబడులు, మౌలికసదుపాయాలు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలన్నింటికీ కలిపి ఖర్చుచేసింది కేవలం రూ.1676 కోట్లు మాత్రమే. రాష్ట్రంలో పరిశ్రమలు, ఎంఎస్ఎంఇలు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ సంస్థలకు ప్రభుత్వ బకాయిలే రూ.5వేల కోట్లకు పైగా ఉండగా, కనీసం బకాయిలకు సరిపడా కేటాయింపులు కూడా ఈ ఏడాది బడ్జెట్ లో లేవు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ పేరుతో లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెబుతున్న కోడిగుడ్డు మంత్రి గుడివాడ అమర్నాథ్ దీనికి ఏం సమాధానం చెబుతారు?

ఈరోజు పాదయాత్ర దారిలో బొంతలవారిపల్లికి చెందిన రమణారెడ్డి అనే రైతుని పొలంవద్ద కలిశాను. 3 ఎకరాల్లో దోస పంట వేయగా, ఇప్పటికే రెండు లక్షల పెట్టుబడి అయింది. మార్కెట్లో సరైన ధర లభించడం లేదన్నాడు. గతంలో 5ఎకరాల్లో వరుసగా మూడేళ్లు టమోటా సాగుచేశా.. రూ.15 లక్షల నష్టం వచ్చింది. ఒకసారైనా మంచి ధర పలికి లాభం వస్తుందని అనుకుంటే ఏనాడు గిట్టుబాటు ధర పలకలేదని, ఇలాగైతే వ్యవసాయం చేయలేమని చెప్పాడు. బోర్లపల్లికి చెందిన రమణ అనే రైతు నన్ను కలిసి తమ కష్టాలను చెప్పాడు. తాను చిన్నపాటి కోళ్లఫారం పెట్టుకుంటే కోళ్లు పొదిగిన సమయంలో కరెంట్ బిల్లు నెలకు రూ.3 వేలు వచ్చింది. దాన్ని సాకుగా చూపించి తన రేషన్ కార్డు తొలగించారని వాపోయాడు. సాధారణ సమయంలో బిల్లు రూ.600 మాత్రమే వచ్చేదని, వ్యవసాయం లాభసాటిగా లేక బతుకుతెరువు కోసం కోళ్లు పెట్టుకుంటే తన నోటికాడ కూడు లాగేశారని ఆవేదన చెందాడు. దారిపొడవునా రమణన్న లాంటి ఎంతోమంది కష్టాలు చూశాకే ఈ ముఖ్యమంత్రికి కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్ అని పేరుపెట్టాను. అధికారంలోకి వచ్చాక ఏడు సార్లు రూ.16వేల కోట్ల కరెంటు బిల్లుల భారాన్ని ప్రజలపై మోపడమేగాక ఆ వంకతో సంక్షేమ పథకాలకు కోత విధించడం ఏం న్యాయం జగన్మోసపురెడ్డీ? మద్దయ్యగారిపల్లిలో యువతీయువకులతో సమావేశమయ్యాను. రాకేష్ అనే సోదరుడు మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎక్కడ చూసినా గంజాయి విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు, టీడీపీ అధికారంలోకి వచ్చాక దీనికి అడ్డుకట్ట వేసి యువత భవిష్యత్తు కాపాడాలని కోరాడు. శ్రీకాంత్ మాట్లాడుతూ... నేను బి.టెక్ చదివా..ఉద్యోగాలకు బెంగళూరు, హైదరాబాద్ వెళ్లాల్సి వస్తోంది. హైదరాబాద్ ని ఐటీ హబ్ చేసింది చంద్రబాబే. మా ప్రాంతంలోనే పరిశ్రమలు వచ్చేలా చూడాలని కోరాడు. సురేంద్ర మాట్లాడుతూ... తంబళ్లపల్లిలో టీడీపీ హయాంలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ ను తొలగించారు. దీంతో కార్మికులు, కూలీలు ఇబ్బంది పడుతున్నారని చెప్పాడు. రవి అనే తమ్ముడు మాట్లాడుతూ... తరలిపోయిన పరిశ్రమలు మళ్లీ తీసుకొచ్చి, మాకు ఉపాధి కల్పించండన్నా అని అడిగాడు. రాష్ట్రంలోని కోట్లాది యువతకు నేను చెప్పేది ఒక్కటే. చంద్రన్నను సిఎం చేసేందుకు మీ వంతు సహకారం అందించండి... పరిశ్రమలు, ఉద్యోగాలు వరదలా వస్తాయి...మీ భవిష్యత్ మీ చేతుల్లోనే ఉంది.

Yours
Nara Lokesh

## యువగళం

## పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటి వరకు నడిచిన దూరం కి.మీ. 565.1 కి.మీ.

45వ రోజు షెడ్యూల్ (17-3-2023)

తంబళ్లపల్లి నియోజకవర్గం

ఉదయం

9.00: కమ్మపల్లి (పులికల్లు పంచాయితీ) నుంచి పాదయాత్ర ప్రారంభం.

9.20: పులికల్లులో స్థానికులతో సమావేశం.

12.15: ములకలచెరువు టీటీడి కళ్యాణమండపం వద్ద భోజన విరామం.

సాయంత్రం

3.15: ములకలచెరువు టీటీడి కళ్యాణమండపం నుంచి పాదయాత్ర కొనసాగింపు.

3.25: ములకలచెరువు సర్కిల్ లో స్థానికులతో మాటామంతీ.

4.00: ములకలచెరువు బహిరంగసభలో యువనేత లోకేష్ ప్రసంగం.

5.30: శ్రీ సత్యసాయిజిల్లా కదిరి నియోజకవర్గంలోకి పాదయాత్ర ప్రవేశం.

7.00: కదిరి నియోజకవర్గం చీకటిమానుపల్లి విడిది కేంద్రంలో బస.


### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి crnews.tdp@gmail.com


1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు








### అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించిన నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్





చైతన్యరథం

# ఉత్సాహంగా సాగుతున్న యువగళం పాదయాత్ర







తంబళ్లపల్లి నియోజకవర్గంలో యువనేత నారా లోకేష్ పాదయాత్ర ఉత్సాహంగా సాగుతోంది. 44వరోజు యువగళం పాదయాత్ర గురువారం బి.కొత్తకోట ఇందిరమ్మ కాలనీ విడిది కేంద్రం నుంచి ప్రారంభమైంది. తొలుత అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి యువనేత



నీరాజనాలు అర్పించారు. అనంతరం సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమంలో భాగంగా అభిమానులతో ఫోటోలు దిగారు. నియోజకవర్గం వ్యాప్తంగా తనని కలవడానికి వచ్చిన ప్రజలను నిరుత్సాహపర్చకుండా ఆప్యాయంగా పలకరిస్తూ సెల్ఫీ ఇచ్చారు. రంగసముద్రం చేరుకున్న లోకేష్ కు మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికి సెల్ఫీలు తీసుకున్నారు. పెద్దతిప్పసముద్రంలోని శ్రీకృష్ణదేవరాయులు సెంటర్లో స్థానిక ప్రజలు, కార్యకర్తలు రహదారులంతా పూలతో నింపి యువనేతకు ఘన



స్వాగతం పలికారు. బాణసందా మోత, డప్పుల దరువుతో జై బాబు.. జై లోకేష్ అనే నినాదాలతో పెద్దతిప్ప సముద్రం హోరెత్తింది. అక్కడి నుండి మద్దయ్యగారిపల్లె మీదుగా కొమ్మరపల్లి విడిది కేంద్రానికి చేరుకుంది.

**పాదయాత్రలో వ్యక్తమైన అభిప్రాయాలు:**

**టమోటా సాగుచేస్తే రూ.15లక్షల నష్టం వచ్చింది**

**-రమణారెడ్డి, పెద్దతిప్ప సముద్రం, బొంతలవారిపల్లి**

ప్రస్తుతం మూడెకరాలలో దోస సాగుచేశాను. ఇప్పటికే రెండు లక్షల పెట్టుబడి కాగా మొదటి కాపు కోశాము. మార్కెట్లో అంతగా మద్దతు ధర లేదు. దోస పంటకు ముందు ఐదెకరాలలో టమోటా సాగు చేశాను. మూడు



దఫాల్లో టమోటా సాగు చేసినందుకు రూ.15 లక్షల నష్టం వచ్చింది. ఒకసారైనా మద్దతు ధర పలికి లాభం వస్తుందన్న ఆశతో మూడుదఫాలు సాగుచేసిన నష్టాలే మిగిలాయి.



**దివ్యాంగులకు ప్రభుత్వం నుంచి ఆదరణ లేదు**

**-దొరిగుంట్ల సురేంద్ర, వికలాంగుడు, పెద్దతిప్పసముద్రం**

వికలాంగులకు ఈ ప్రభుత్వంలో కనీసం సంక్షేమ పథకాలు సరిగా రావడం లేదు. తమకు ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదరణ లేదు. గత ప్రభుత్వంలో వికలాంగులకు ట్రై సైకిళ్లు, స్కూటర్లు ఇచ్చే, వారు. ఇప్పుడు



అవేమీలేవు. టిడిపి అధికారంలోకి వచ్చాక దివ్యాంగులను ఆదుకోవాలి.

**బిల్లు ఎక్కువ వచ్చిందని రేషన్ కార్డు తొలగించారు!**

**-రమణారెడ్డి, బోర్లపల్లికి చెందిన రైతు.**

నేను చిన్నపాటి కోళ్లఫారం పెట్టుకున్నాను. కోళ్లు పొదిగిన సమయంలో కరెంట్ బిల్లు నెలకు రూ.3 వేలు వస్తోంది. దాన్ని సాకుగా చూపించి నా రేషన్ కార్డు తొలగించారు. సాధారణ సమయంలో బిల్లు రూ.600 మాత్రమే వస్తోంది. స్వయం ఉపాధి కోసం కోళ్ల పెంచుకోవడం తప్పా? నా రేషన్ కార్డు తిరిగి మంజూరు చేయాలి.









చైతన్యరథం

# బుడుగ, బేడజంగాల సమస్యలపై అధ్యయన కమిటీ

- నారా లోకేష్





బుడుగ, బేడ జంగాల సమస్యలపై అధ్యయన కమిటీ వేసి ఆ నివేదికను పరిశీలించి న్యాయం చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా తంబళ్ళపల్లె నియోజకవర్గం బి కొత్తకోట ఇందిరమ్మ



కాలనీ విడిది కేంద్రం వద్ద గురువారం బుడుగ, జంగ సంక్షేమ సంఘం ప్రతినిధులు లోకేష్ ను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి విన్నవించారు.



తామంతా చిరువ్యాపారాలు చేసుకుంటూ బతుకుబండి లాగిస్తూ దుర్భర దారిద్ర్యం అనుభవిస్తున్నామని వారు చెప్పారు. బుడుగ, బేడ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చే అంశంపై 2018 లో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జె సి శర్మ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ అధ్యయనం చేసి నివేదిక ఇచ్చిందని వారు లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు.
అధికారంలోకి వచ్చిన వెంటనే తమ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన జగన్ నాలుగేళ్ళు అయినా తమను పట్టించుకోలేదని చెప్పారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. ఓట్లకోసం అడ్డగోలు హామీలు ఇచ్చి ఆ తర్వాత మాటతప్పి మడమతిప్పటం జగన్ నైజం అని లోకేష్ విమర్శించారు. బుడుగ, బేడ జంగాలు ఆర్థికంగా అనిలదొక్కుకునేందుకు సబ్సిడీ రుణాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.



చంద్రబాబును సిఎం ను చేసేందుకు అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.







# 'అధికార' అంతానికి ఆరంభమిదే !

(మొదటిపేజి తరువాయి)

స్వల్పంగా వెనుకబడి వున్నప్పటికీ, తర్వాతి రౌండ్ లలో పుంజుకునే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. అది గమనించిన తర్వాతే వైసీపీ అభ్యర్థి తరపున దౌర్జన్యాలకు తెరతీశారు. కౌంటింగ్ కేంద్రానికి సమీపంలో వున్న కాలనీల నుంచి కొంతమంది ఏవిధమైన గుర్తింపు కార్డులు లేకుండా ప్రవేశించారు. దీంతో వైసీపీ, టీడిపి ఏజంట్లు మధ్య తీవ్రస్థాయిలో ఉద్రిక్తత చోటుచేసుకుని, కౌంటింగ్ కు అంతరాయం ఏర్పడింది. ఓట్ల లెక్కింపు అన్ని రౌండ్ ల లెక్కింపు పూర్తయ్యే సమయానికి గెలుపుకు అవసరమైన మేజిక్ ఫిగర్ సాధించాల్సి వుంది.
చెల్లుబాటు అయిన ఓట్లలో సగం ఓట్లు, దానికి అదనంగా మరొక ఓటు ను కలిపి అధికారులు మేజిక్ ఫిగర్ ను నిర్ణయిస్తారు. మేజిక్ ఫిగర్ చేరుకోని పక్షంలో మరలా మొదటి నుంచి రెండవ ప్రాధాన్యతా ఓటు లెక్కిస్తారు.


## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com


తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థి బ్యాలెట్ పేపర్ తో ప్రారంభించి ఒక్కొక్కరిని ఎలిమినేట్ చేసు కుంటూ ఓట్లు లెక్కిస్తారు. ఆ పరిస్తితి ఉత్పన్నం అయితే ఫలితాల వెల్లడి మరింత ఆలస్యం అయ్యే అవకాశం వుంది. అయితే ప్రస్తుత ఓటింగ్ లెక్కింపు సరళిని బట్టిచూస్తే టిడిపి అభ్యర్థులు మొదటి ప్రాధాన్యత ఓటుతోనే విజయం సాధించే అవకాశాలు కన్పిస్తున్నాయి.

**బలమైన సంకేతం**

పట్టభద్రుల నియోజకవర్గ కు వచ్చిన పోస్టల్ ఓట్లలో దాదాపు 40 శాతంకు పైగా  చెల్లకుండా పోవటం సంచలనం కల్గిస్తోంది. పోస్టల్ బ్యాలెట్ లలో అత్యధికులు ఉద్యోగులే. వారంతా పట్టభద్రులు కావటంతో పాటు, ఎన్నో ఎన్నికలలో ఓట్లు వేసిన అనుభవశాలురు. వారి ఓట్లు చెల్లకుండా పోవటం వెనుక మర్మం వుందని భావిస్తున్నారు. ఈ పరిణామం ద్వారా తామంతా అధికార పార్టీకి వ్యతిరేకంగా ఉన్నామన్న బలమైన సంకేతం పంపినట్టు అయింది. పోస్టల్ ఓట్లు పరిమిత సంఖ్యలో ఉంటాయి. కనుక ఆ ఓట్లు అధికార పార్టీకి వ్యతిరేకంగా వేస్తే వేధింపులకు గురికావలసి వస్తుందన్న భయంతోనే ఉద్యోగులు ఎక్కువ మంది ఈ మార్గాన్ని ఎంచుకున్నట్టు భావిస్తున్నారు.

**బరితెగింపు.. పోరాట పటిమ**

పట్టభద్రుల ఎన్నికలలో టిడిపి ఆధిక్యాన్ని జీర్ణించుకోలేని అధికార పార్టీ కౌంటింగ్ కేంద్రాల్లోనూ బరితెగించింది. ఓట్ల లెక్కింపుతో సంబంధం లేని వ్యక్తులను కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్ళారు. ఉత్తరాంధ్ర కౌంటింగ్ కేంద్రంలోకి టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి కార్యదర్శి లావణ్య వెళ్ళటం వివాదాస్పదం అయింది. దానిపై టిడిపి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా రాయలసీమ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి అనంతపురం లో నున్న కౌంటింగ్ కేంద్రంలోకి కొంతమంది వ్యక్తులు అక్రమంగా చొరబడటంతో ఘర్షణ పూరిత వాతావరణం ఏర్పడింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారటంతో అక్కడ కౌంటింగ్ కు అంతరాయం ఏర్పడింది. అంతకు ముందు ఇదే కేంద్రంలో జులుం ప్రదర్శించ బోయిన అధికార పార్టీ అభ్యర్థి తరపు ఏజెంట్లను టిడిపి అభ్యర్థి తరపు ఏజంట్లు గట్టిగా ప్రతిఘటించారు. మొత్తం మీద కౌంటింగ్ కేంద్రాలలో దౌర్జన్యాలకు ప్రయత్నించిన అధికార పార్టీ నాయకులు ను టిడిపి ఏజెంట్ లు దీటుగా ఎదుర్కొన్నారు. కాగా ఉత్తరాంధ్ర కౌంటింగ్ కేంద్రం వద్ద మీడియా పై హఠాత్తుగా ఆంక్షలు విధించి, అర్ధరాత్రి సమయంలో వారందరినీ బలవంతంగా పంపించి వేయటం పలు అనుమానాలకు తావిస్తుంది. ఉదయం నుంచి లేని అంక్షలు ఇప్పుడు ఎందుకు పెడుతున్నారని మీడియా సిబ్బంది పోలీసులతో వాగ్వివాదానికి దిగారు.

# ఎపిని గంజాయి రహిత రాష్ట్రంగా మారుస్తాం



(మొదటిపేజ తరువాయి)

కంపెనీలు వెళ్లిపోయాయని చెప్పారు. టిడిపి హయాంలో 6 లక్షల ఉద్యోగాలు, 40వేల కంపెనీలు వచ్చినట్టు వైసీపీ ప్రభుత్వం శాసనసభ సాక్షిగా అంగీకరించిందన్నారు. గతంలో ఉడ్తా పంజాబ్ చూశాం. ఇప్పుడు ఉడ్తా ఏపీ చూస్తున్నామని విమర్శించారు. తంబళ్ళపల్లె లో కంపెనీలు రావాలంటే ప్రజలు పెద్దిరెడ్డి కుటుంబానికి బై బై చెప్పాలన్నారు.

టిడిపి హయాంలో అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపించామని లోకేష్ వెల్లడించారు. రాయలసీమకి ఎలెక్ట్రానిక్స్ అండ్ ఆటోమోబైల్ పరిశ్రమలు, విశాఖపట్నంకు ఐటి కంపెనీలు తీసుకొచ్చామన్నారు. తంబళ్ళపల్లె అభివృద్ధికి రూ.1500 కోట్లు నిధులు ఇచ్చి అభివృద్ధి చేశామని చెప్పారు. ఎన్నికల ముందు కేజీ టు పీజీ ఉచిత విద్యా అన్న జగన్ అధికరంలోకి వచ్చాక విద్యా దీవెన, వసతి దీవెన అంటూ మోసం చేస్తున్నాడని విమర్శించారు. గతంలో ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం ద్వారా నేరుగా కాలజీలకు ఫీజు చెల్లించి తల్లిదండ్రులుపై భారం లేకుండా చేశామన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే పాత రీ ఇంబర్స్మెంట్ విధానాన్ని పునరుద్ధరిస్తామని చెప్పారు. జగన్ అంటే జైలు, బాబు అంటే ఒక బ్రాండ్ అని పేర్కొన్నారు. జయిలుకి వెళ్ళిన ఆర్ధిక ఉగ్రవాదిని చూసి పెట్టుబడులు పెట్టడానికి ఎవరు వస్తారని ప్రశ్నించారు. జగన్ పాలనలో వచ్చిన ఒక్క పరిశ్రమ చూపించమని సవాల్ చేశారు. టిడిపి తెచ్చిన కంపెనీలకు రిబ్బన్ కటింగ్‌లు చేయటం మినహా వైసీపీ హయాంలో వచ్చిన కంపెనీ ఒక్కటైనా వున్నదా అని ఆయన ప్రశ్నించారు. పాడి రైతులు, మామిడి రైతులు, ఇసుక, మైన్లు, భూమి, ప్రాజెక్ట్లు, రోడ్ల నిర్మాణం అన్నీ పెద్దిరెడ్డి కుటుంబానివేనన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు పరిశ్రమలు రావాలంటే పెద్దిరెడ్డి కుటుంబాన్ని సాగనంపాలని చెప్పారు.

టిడిపి అధికారంలోకి రాగానే స్వయం ఉపాధికి పెద్ద పెట్ట వేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. రుణాలు పెద్ద ఎత్తున ఇచ్చేలా చేస్తామన్నారు. గతంలో జగన్ కారణంగా ఐఏఎస్ లు జైలుకెళ్లారని, ఈ సారి జగన్ తో పాటు కొంతమంది ఐపిఎస్‌లు అధికారులు కూడా జైలుకు వెళ్లబోతున్నారని చెప్పారు. వ్యవసాయం, అనుబంధ రంగాల పట్ల ఆసక్తి వున్న యువతను ప్రోత్సహిస్తామని తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు స్పోర్ట్స్ యునివర్సిటీ తీసుకువస్తామని హామీ ఇచ్చారు. సక్సెస్ కి షార్ట్ కట్ వుండదని, యువత కష్టపడితేనే విజయం దక్కుతుందన్నారు. టిడిపి వేసిన సిసి రోడ్ల మీద వైసీపీ నాయకులు గడపగడపకు కార్యక్రమం చేస్తున్నారని చెప్పారు. యువతను టిడిపిలో రాజకీయంగా ప్రోత్సహిస్తామని చెప్పారు. అధికారులపై వత్తిడి తెచ్చి తనకు నోటీసులు ఇచ్చి జిల్లానుంచి పంపించి చాలెంజ్ కి వచ్చానని ఎంపీ మిధున్ రెడ్డి గొప్పలు చెప్పుకున్నాడని విమర్శించారు. జగన్ ఇప్పటికీ బెయిల్ పైనే బ్రతుకుతున్నదన్నారు. కోర్టుకు వెళ్ళి అరెస్టు చేయొద్దు అని ఉత్తర్వులు తెచ్చుకునే వాళ్ళు సైతం తమకు నీతులు చెబుతున్నారని చెప్పారు. దమ్ము, ధైర్యం తో ప్రజల్లో తిరుగుతున్న, మేము ఏం చేశామో చెబుతున్నా, మీకు సత్తా వుంటే ఏం పీకారో చెప్పండి అంటూ సవాల్ విసిరారు. చెల్లికి న్యాయం చేయలేని జగన్ రాష్ట్రంలోని యువతకు న్యాయం చేస్తానంటూ చెవిలో పువ్వు పెడుతున్నాడని విమర్శించారు. తండ్రితో సమానమైన బాబాయిని లేపేసిన వాళ్ళు తమకు నీతులు చెబుతున్నారని పేర్కొన్నారు.

# వృద్ధిరేటు పెరిగినా ఆదాయం ఎందుకు పెరగలేదు?

(మొదటిపేజ తరువాయి)

ప్రవేశ పెట్టిన సమయంలో జగన్ అడిగారని, ఇప్పుడు అదే ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. జగన్ ఆర్ధిక విధానాలు అధ్యయనం చేసేందుకు అంతర్జాతీయ సంస్థలు తహతహలాడుతున్నాయని ఆయన ఎద్దేవ చేశారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో కేశవ్ మాట్లాడారు. కేశవ్ మీడియా సమావేశంలో మాట్లాడిన మాటలు యథావిధిగా ఆయన మాటల్లోనే ..

బడ్జెట్లో పెరుగుతున్న లక్షలకోట్ల అభివృద్ధి, వాస్తవానికి క్షేత్రస్థాయిలో ఎక్కడాకనిపించడం లేదు. సాగునీటిరంగం, ఇతరప్రధానరంగాలకు టీడీపీప్రభుత్వం పెట్టినఖర్చుతోపోలిస్తే, ఈ4ఏ ళ్లలో వైసీపీప్రభుత్వం చేసినఖర్చు చాలాచాలాతక్కువ. 4ఏళ్లలో వివిధ ప్రధాన రంగాలకు జగన్ ప్రభుత్వం రూ.20వేలకోట్లుకూడా ఖర్చుపెట్టలేదు. అవికూడా పాతబిల్లుల చెల్లింపులకే. అంటే రూ.10వేలకోట్లు కూడా ఖర్చుపెట్టలేదు. ఉదాహరణకు చంద్రబాబు హయాంలో కేటాయిం పులు రూ.100 లు ఉంటే, ఖర్చు 95రూ.లు ఉండేది. వైసీపీ ప్రభుత్వంలో ఖర్చులు రూ.40, 50కే పరిమితం అవుతున్నాయి. శాసనసభ ఆమోదంమేరకు శాఖలుఖర్చు చేస్తున్నాయా?లేదా? చేయకపోతే నిరుపయోగంగా ఉన్ననిధుల్ని ఎలా ఖర్చుచేయాలనే ఆలోచన ప్రభుత్వం అసలు చేయడంలేదు. కొన్నికొన్నిశాఖల్లో శాసనసభ అనుమతితో పనిలేకుండానే ఖర్చుపెడుతున్నారు. నిధులకేటాయింపు, ఖర్చుల్లో వైసీపీ ప్రభుత్వానికి జవాబుదారీతనం లేదు. ఈమాట మేం అంటున్నదికాదు..సీ.ఏ.జీ (కాగ్) నే రూ.86వేలకోట్లఖర్చుకి వైసీపీ ప్రభుత్వం లెక్కలు చూపలేదని చెప్పింది. మాటలు, కవితలతో ఆకట్టుకోవాలనిచూస్తే సామా న్యులకు ఒరిగేదేం లేదు. **గ్రోత్ రేట్ పెరిగితే ఆదాయంపెరగాలని అన్న జగన్, ఇప్పుడు తనప్రభుత్వంలో గ్రోత్ రేట్ పెరిగినా ఆదాయం ఎందుకు పెరగలేదో సమాధానంచెప్పాలి.**

జగన్మోహన్ రెడ్డి పదేపదే చెబుతున్న మాట తనప్రభుత్వం అద్భుత ప్రగతి సాధిస్తోంది అని, దేశప్రగతి కంటే ఏపీ ప్రగతే బాగుందని. ఇదే జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబునాయుడి హయాంలో అప్పటి ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు, మాట్లాడుతూ, "గ్రోత్ రేట్ కు, రెవెన్యూస్ కి సంబంధంలేదు. బడ్జెట్ లో చూపే తప్పుడు లెక్కలవల్ల నష్టమే ఎక్కువ. అరుణ్ జైట్లీగారు 7శాతం జీడీపీని చూపిస్తూడైరెక్ట్ ట్యాక్స్ రెవెన్యూ 35శాతపెరిగిందన్నారు. 9, 9.5శాతం గ్రోత్ రేట్ ఏపీ ప్రభుత్వం చూపిస్తుంటే, డైరెక్ట్ ట్యాక్స్ రెవెన్యూకూడా 35శాతం పెరగాలికదా!" అన్నారు. గ్రోత్ రేట్ పెరిగితే ఆదాయం పెరగాలని అప్పుడు జగన్ అన్నాడు. రైతు భాషలో చెప్పాలంటే పంట ఏపుగా పెరిగితే దిగుబడి పెరగాలి. అదేలెక్కన ఏపీప్రభుత్వం అభివృద్ధి బ్రహ్మాండంగా చేస్తే, దానికితగినట్టు ఆదాయంపెరగాలికదా!

వైసీపీప్రభుత్వం చంద్రబాబు హయాంలో సాధించిన వృద్ధిరేటుని తన ఘనతగా చెప్పుకుంది. జగన్ తన నాలుగేళ్ల పాలనలోసాధించిన గ్రోత్ రేట్ సున్నా. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక తొలి సంవత్సరం నమోదైన గ్రోత్ రేట్ 8.6శాతం. చంద్రబాబు హయాంకంటే మెరుగ్గా పెరిగిందని, అద్భుతమైన ప్రగతిసాధించామని జబ్బలు చరుచుకున్నారు. అలానే రెండోఏడాది 11.43శాతం సాధించామని, కరోనాటైమ్ లోకూడా అద్భుత ప్రగ తి నమోదైందని ప్రకటనలువేశారు. ఆ ఏడాది అక్వారంగం ఆదాయం బాగాపెరిగినట్టు చెప్పారు. వాస్తవంలో మాత్రం ప్రపంచవ్యాప్తంగా కూడా ఆక్వా ఎగుమతులు ఆగిపోయి, ఆ రంగం తిరోగమనంలో పయనించింది. దేశంలోకూడా ఆక్వారంగంపరిస్థితి అలానే తయారైంది. అలాంటిది ఏపీమాత్రం ఆక్వారంగంతో ప్రగతిసాధించినట్టు చెప్పింది. ఇలాంటి మర్మాలు సామాన్యులకు అర్థంకావు. జగన్ ప్రభుత్వం నిజంగా అద్భుతమైన గ్రోత్ రేట్ సాధిస్తే, దానికి తగినట్టు ప్రభుత్వ ఆదాయం ఎందుకు పెరగలేదో, గొప్ప ఆర్థికవేత్త అయిన జగన్ సమాధానం చెప్పాలి. అప్పులు తప్ప, ఆదాయం లేని ప్రభుత్వం గొప్పలతో మభ్యపెట్టాలని చూసింది.

2018-19లో రాష్ట్ర ఆర్థికవృద్ధిరేటు 22వశాతంలో ఉంటే, తాము మొట్ట మొదటిస్థానానికి తీసుకొచ్చామని చెప్పారు. ఎలా తీసుకొచ్చారో ఆర్థికశాఖా మంత్రి వివరాలు బయటపెట్టగలరా? కేవలం ప్రభుత్వ ప్రకటనలద్వారా దేశంలో తామే నెంబర్-1 అని చెప్పుకుంటున్నారు. తొలి ఏడాది నమోదైనగ్రోత్ రేట్ చంద్రబాబు హయాంలో సాధించిన అభివృద్ధివల్లే నమోదైంది. జగన్ తన నాలుగేళ్ల పాలనలో సొంతంగా సాధించిన గ్రోత్ రేట్ సున్నా. ఈ వ్యవహారంపై శాసనసభలో తాము లేవనెత్తే ప్రశ్నలకు సమాధానం చెప్పగల ధైర్యం ఆర్థికమంత్రి బుగ్గనకు ఉందా?

ప్రజల్ని ఆర్థికంగా ఎంపవర్ చేసేవాటికి జగన్ ప్రభుత్వం ఖర్చులు పెంచలేదు. 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యేనాటికి ఉన్నరెవెన్యూలోటు రూ.13,898కోట్లు. ఈ నాలుగేళ్లలో జగన్ ప్రభుత్వం దాన్ని రూ.లక్షా10వేలకోట్లకు పెంచింది. ఇంతపెంచి కేపిటల్ ఎక్సపెండేచర్ పెంచారా? అంటే, అదీలేదు. కేపిటల్ ఎక్స్ పెండేచర్ అంటే ఇరిగేషన్ ప్రాజెక్ట్ లు, రోడ్లు, ఆసుపత్రులు, భవనాలు, పాఠశాలల నిర్మాణం. వాటిద్వారా వచ్చే ఆదాయం. ఇవి ఏమైనా పెంచారా అంటే, ఏమీలేదు. చంద్రబాబు హయాంలో పెరిగిన గ్రోత్ రేట్ ఎంత? వచ్చి న ఆదాయంఎంత? అలానే ఇప్పుడు మీప్రభుత్వంలో పెరిగిన గ్రోత్ రేట్, వచ్చిన ఆదాయం వివరాలు బయటపెట్టాలని బుగ్గనను డిమాండ్ చేస్తున్నాం. ఇవన్నీ మాప్రభుత్వంలో జగన్ అడిగినప్రశ్నలే. వాటినే ఇప్పుడు మేం అడుగుతున్నాం. ప్రజల్ని ఆర్థికంగా బలోపేతంచేసే పథకాలకు జగన్ ప్రభుత్వం చేస్తున్నఖర్చుచాలాచాలా స్వ ల్పం.ఈ బడ్జెట్లో జగన్ ప్రభుత్వం ప్రజల్ని ఎంపవర్ చేసేవాటికి ఖర్చులు పెంచలేదు. చంద్రబాబు హయాంలో కేపిటల్ ఎక్స్ పెండేచర్ 12.18శాతం వుంటే, జగన్ ప్రభుత్వంలో అది 6.77శాతం మాత్రమే. కేపిటల్ ఎక్స్ పెండేచర్ కు నిధులు వెచ్చించకుండా ప్రభుత్వఆదాయం ఎలా పెరుగుతుంది?

ముఖ్యమంత్రి ఎకనమిస్ట్ కాదు, గ్రేట్ కేపిటలిస్ట్. ముఖ్యమంత్రి తనకు తాను గొప్ప ఎకనమిస్ట్ నని చెప్పుకున్నాడు. పాకిస్తాన్ పాలిటిక్స్, శ్రీలంక ఎకనామిక్స్ లో జగన్ దిట్ట. గ్రేటెస్ట్ కేపిటలిస్ట్ అయిన జగన్ పొరపాటున ఎకనమిస్ట్ అని చెప్పుకున్నట్టున్నాడు. ప్రజాస్వామ్యానికి కాదు, జగన్ ధనస్వామ్యానికి నిలువెత్తు రూపం. అలాంటి వ్యక్తి తాను పేదవాడినని చెప్పడం సిగ్గుచేటు. క్యాష్ వార్ లో జగన్ బలంగా ఉన్నాడు. వచ్చేఎన్నికల్లో దాన్నే అమలుచేస్తాడు. కానీ ప్రజలు వచ్చే ఎన్నికల్లో క్లాస్ వార్, క్యాష్ వార్ ను కాకుండా, పెర్ఫార్మెన్స్ వార్ నే నమ్ముతారు.

జగన్ అద్భుతాలకు గొప్పపరిశ్రమలు, గొప్పపెట్టుబడులు వచ్చాయి. జగతి పబ్లికేషన్స్, భారతి సిమెంట్స్ సంస్థలకు వస్తున్నలాభాలే అందుకు నిదర్శనం. జగన్ తన విధానాలతో పేదరికాన్ని కాకుండా పేదల్ని నిర్మూలిస్తున్నాడు. జగన్ ఆర్థిక విధానాలు, బిజినెస్ మోడల్ ను స్టడీ చేయడానికి అంతర్జాతీయసంస్థలు తహతహలాడుతున్నాయి. జగన్ ఒక్కసారి నేలమీద నడిస్తేనే (పాదయాత్ర) ప్రజల జీవితాలు తలకిందులయ్యాయి. ఆయన ఎప్పుడూ ప్రత్యేక విమానాల్లో గాల్లో తిరిగితేనే రాష్ట్రానికి, జనానికి మంచిది. టీడీపీ ఆవిర్భవించాకే బీసీలు రాజకీయపార్టీలవైపు చూడటం మొదలైంది. ఢిల్లీ నుంచి తన మిత్రులకు నోటీసులు వచ్చాకే జగన్ ఢిల్లీ పర్యటన ఖరారవుతుంది. స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం వేదికను బీసీల వేదికగా మార్చారు. టీడీపీ మాది అని బీసీలంతా గర్వంగా చెప్పుకుంటున్నారు. బీసీల్నిజగన్ నా బీసీలు అంటుంటే వారు భయపడుతున్నారు. నా అన్నవారిని జగన్ ఏంచేశాడో అందరికీ తెలుసుకదా! అని ఎద్దేవ చేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



పొట్టి శ్రీరాములు రాష్ట్రం కోసం తన ప్రాణాన్ని తృణ ప్రాయంగా త్యాగం చేశారు. గాంధీ మార్గంలో పోరాటం చేసి తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారు. యువత ఆయన త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి.

\- నక్కా ఆనంద్ బాబు, మాజీ మంత్రి

# వ్యవసాయ బడ్జెట్ అంతా ఓ బూటకం: సోమిరెడ్డి



ఓ వైపు వ్యవసాయ శాఖను మూతేసి మరోవైపు పచ్చి అబద్ధాలు చెబుతూ రైతుల గొంతు కోస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. వైసీపీ పాలనలో వ్యవసాయ అనుబంధ రంగాలకు ఖర్చు చేసిన మొత్తాన్ని పథకాల వారీగా శ్వేతపత్రం విడుదల చేసే దమ్ము ఈ మంత్రులకు ఉందా అని ప్రశ్నించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వ్యవసాయసాయ అనుబంధ రంగాలకు రూ.41,436 కోట్లు అని ప్రకటించారు. బడ్జెట్ సమావేశంలో పచ్చి అబద్ధాలతో శాసనసభను తప్పుదోవ పట్టించడం వైసీపీ ప్రభుత్వ మోసాలకు పరాకాష్ట. కొద్ది రోజుల క్రితమే పీఎం కిసాన్ నిధుల జమ సందర్భంగా నాలుగేళ్లలో రైతులకు రూ.1.45. 754 కోట్లు ఖర్చు పెట్టామని ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చింది. ఈ రోజు కాకాణి అసెంబ్లీలో మాట్లాడుతూ రూ.1,54,000 కోట్లు ఖర్చు పెట్టామని చెప్పారు. అందులోనూ పంటల కొనుగోలు, ఉచిత విద్యుత్ కు మాత్రమే రూ.95,000 కోట్లు ఖర్చు పెట్టినట్టు చూపుతున్నారు. ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ఎఫ్‌సీఐకు బియ్యం అమ్ముకుని కూడా దానిని రైతులకు పెట్టిన ఖర్చుగా చూపడం దురదృష్టకరం. మీరే కొత్తగా ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు, వేల కోట్లు ఖర్చుపెడుతున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారు. ఆ ఖర్చును ఇటు వ్యవసాయ రంగంలో చూపుతున్నారు, అటు విద్యుత్ శాఖ ఖర్చులోనూ చూపుతూ మాయ చేస్తున్నారు. ఇలాంటి పచ్చి అవాస్తవాలతో లక్షల కోట్లు ఖర్చుపెట్టామని చెప్పడం రైతుల గొంతు కోయడమేనని అన్నారు.ఆ రూ.1.45 లక్షల కోట్లలోనూ నాలుగేళ్లలో మీరు ఖర్చు పెట్టింది రూ.35,700 కోట్లు మాత్రమే. రైతు భరోసాగా ఒక్కో రైతు కుటుంబానికి రూ.7500 ఇస్తూ ఏడాదికి ఖర్చుబెడుతున్నది రూ.3900 కోట్లే..మిగిలిన వ్యవసాయ శాఖ మొత్తం మూతేశారు . భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు సాయిల్ కార్డులు అందజేసి అవగాహన కల్పించినందున 20 శాతానికి పైగా పెట్టుబడి తగ్గిందని, అదే స్థాయిలో దిగుబడి పెరిగిందని అసెంబ్లీ సాక్షిగా బుగ్గన చెప్పడం హాస్యాస్పదంగా వుందని అన్నారు.

# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి

ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులు అమరజీవి పొట్టి శ్రీరాములు అని టీడీపీ నేతలు కొనియాడారు. పొట్టి శ్రీరాములు జయంతి సంధర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విగ్రహానికి టీడీపీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా... మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ... పొట్టి శ్రీరాములు రాష్ట్రం కోసం తన ప్రాణాన్ని తృణ ప్రాయంగా త్యాగం చేశారు. ఇది తెలుగు ప్రజల పట్ల ఆయనకు ఉన్న ప్రేమాభిమానాలను తెలియజేస్తోందన్నారు. టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడు పొట్టి శ్రీరాములు. నాడు మద్రాస్ రాష్ట్రంలో తెలుగువారికి జరుగుతున్న అన్యాయాలు, అవమానాల్ని సహించలేక ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం ప్రారంభించారు. 54 రోజులు నిరాహార దీక్ష చేసి 1952 డిసెంబర్ 15 మరణించారు. ఆయన దీక్ష ఫలితంగా అక్టోబరు 1 ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం జీవితాంతం పొట్టి శ్రీరాములు కృషి చేశారు. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీ రాములు పోరాటం చేస్తే తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం ఎన్టీఆర్ పోరాటం చేశారు. పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనపై ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలి. రాష్ట్రం నుంచి వైసీపీని తరిమికొట్టినప్పుడే పొట్టి శ్రీరాములుకి ఘనమైన నివాళి అని గురజాల మాల్యాద్రి అన్నారు.



## నిమ్మకూరులో బాలయ్య సందడి

హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన స్వగ్రామమైన కృష్ణాజిల్లా నిమ్మకూరులో కొద్దిసేపు సందడి చేశారు. అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించడంతో దొరికిన కొద్దిపాటి విరామంతో స్వగ్రామం వచ్చారు. కారు దిగి బంధువుల ఇంటికి వెళుతున్న బాలయ్యకు సమీపంలోని మహిళా కళాశాల విద్యార్థినీలు ఎదురు వచ్చి స్వాగతం పలుకుతూ, జై బాలయ్య అంటూ నినాదాలు చేయగా, బాగా చదువుకోండని విద్యార్థినీలను బాలకృష్ణ ఆశీర్వదించారు.సమీప బంధువులతో కొద్దిసేపు ముచ్చటించిన బాలకృష్ణ , వెను తిరిగారు.

# రామ్‌గోపాల్ వర్మను ముఖ్య అతిథిగా పిలవడం హేయం

నాగార్జున వర్సిటీ వీసీపై చర్యలు కోరుతూ జాతీయ మహిళా కమిషన్, యూజీసీలకు అనిత లేఖలు



ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో 15వ తేదీన జరిగిన అకాడమిక్ ఎగ్జిబిషన్‌బి 2023 ప్రారంభోత్సవ కార్యక్రమానికి సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మను వైస్ ఛాన్స్ లర్ ఆహ్వానించడంపై రాష్ట్రం తెలుగు మహిళ అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆమె ఈ మేరకు జాతీయ మహిళా కమిషన్, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కమిషన్ ఛైర్ పర్సన్ లకు లేఖలు రాశారు. మహిళలను కించ పరుస్తూ మహిళల పట్ల ఏమాత్రం గౌరవం లేని వ్యక్తి రామ్ గోపాల్ వర్మ అని, అటువంటి వ్యక్తిని ఇటువంటి కార్యక్రమానికి పిలవటం ఏమిటంటూ ఆమె ప్రశ్నించారు. వర్మ తన ప్రసంగంలో కూడా మహిళలను కించపరుస్తూ మాట్లాడారని ఆమె పేర్కొన్నారు. వైస్ ఛాన్సలర్ పై చర్యలు తీసుకోవాలని ఆమె తన లేఖల్లో కోరారు.



## వైసిపి నేతలకు కోడ్ వర్తించదా?: వర్ల

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ పేరుతో లోకేష్ యువగళం పాదయాత్రకు అడ్డంకులు సృష్టించి..వైసీపీ నేతలు మాత్రం ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించారంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య లేఖ రాసారు. లోకేష్ యువగళం పాద యాత్రను అడుగడుగున అడ్డుకుంటున్నారు. ఎన్నికల కోడ్ పేరుతో నోటీసులు జారీ చేసి క్యాంప్ ను కురబలకోటకు తరలించారు. ఎన్నికల కోడ్ ప్రకారం పోలింగ్ కు 48 గంటల ముందు ఎటువంటి సభలు, సమావేశాలు, ప్రచారాలు చేయరాదు. బయటి వ్యక్తులు ఎవరు నియోజక వర్గంలో ఉండరాదు. ఎన్నికల కోడ్ ను గౌరవించి లోకేష్ గారు తన క్యాంపును వీడి హైదరాబాద్ వెళ్లారు. తిరిగి ఎన్నికల తర్వాత మాత్రమే పాదయాత్ర ప్రారంభించారు. కానీ, వైసీపీ ఎంపీ మిధున్ రెడ్డితో సహా అనేక మంది వైసీపీ నేతలు తంబళ్లపల్లెలోనే ఉన్నారు. కురబలకోట నుంచి తంబళ్లపల్లె వరకు అనేకమందితో ర్యాలీ నిర్వహించారు. పెద్దసంఖ్యలో ర్యాలీలో పాల్గొన్న వైసీపీ మద్దతుదారులు నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. ఎంపీ మిధున్ రెడ్డి, ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకానాద్ రెడ్డి, నవాజ్ బాషా, జెడ్పీ ఛైర్మెన్ శ్రీని వాసులు, ఎంపి రెడ్డప్ప లు పత్రికా సమావేశంలో పాల్గొన్నారు.



గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రటరీలు రాజా మాస్టర్, చిట్టిబాబు, మద్దిరాల మ్యాని, గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జ్ లు, అన్నీ డివిజన్ల కమిటీ కార్యవర్గంతో పాటు కార్పొరేటర్లు, కార్పొరేటరుగా పోటీ చేసిన అభ్యర్థులు, రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ అన్నీ అనుబంధ కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు



## ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

తెలుగుదేశం పార్టీ ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి వినూత్నంగా చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తణుకు నియోజకవర్గ మాజి శాసనసభ్యులు శ్రీ ఆరిమిల్లి రాధాకృష్ణ గారి ఆధ్వర్యంలో అత్తిలి మండలం ఈడురు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/



గ్రామాలలో ఉన్న పట్టా భూముల్లో మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. న్యాయస్థానం ద్వారా మట్టి మాఫియాకు అడ్డు తగులడంతో ఇళ్లపై దాడులకు దిగారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.

– జవహర్, మాజీ మంత్రి

# పెచ్చుమీరుతున్న వైసిపి ఆగడాలు

– అధికారం మాటున రెచ్చిపోతున్న మట్టి మాఫియా



రావులపాలెం, కొమరాజులంకలో అధికారం అడ్డుపెట్టుకుని వైసీపీ నాయకుల ఆగడాలు రోజురోజుకీ పెరిగి పోతున్నాయని ఇళ్లపై దాడులకు దిగుతున్నారని కొత్తపేట నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శిం చారు. అధికారం అడ్డుపెట్టుకుని మట్టి మాఫియా చెలరేగిపోతోంది. ధన దాహంతో కొట్టుమిట్టాలాడు తున్నారు. వారిని ప్రశ్నించినా, లేదా అడ్డు తగిలినా ఇంటి మీదకు వచ్చి దాడులకు దిగుతున్నారని దళిత సోదరులను పావులుగా చేసి కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు. ఎన్నడూ లేని విధంగా గ్రామాలలో ప్రశాంతతను భంగం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న రాత్రి మాజీ సర్పంచ్ గుర్రాల నాగభూషణం ఇంటిపై జరిగిన దాడిని తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. వాస్తవ విషయాన్ని పరిగణలోకి తీసుకుని చట్ట పరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా అమలాపురం జిల్లా ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డికి తెలుగుదేశం పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టవలసిందిగా జిల్లా ఎస్పీని అభ్యర్థించారు. అసలు విషయాని కొస్తే గ్రామాలలో ఉన్న పట్టా భూముల్లో మట్టిని అక్రమంగా తరలిస్తుంటే కొమరాజులంక మాజీ సర్పంచ్ గ్రామస్తులు కలిసి న్యాయస్థానన్ని ఆశ్రయించారు. న్యాయస్థానం ద్వారా మట్టి మాఫియాకు అడ్డు తగులుకోవడంతో ఇళ్లపై దాడులకు దిగారు భయభ్రాంతులకు గురిచేసి వారు పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. జరిగిన సంఘటనను ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు బాధితులకు అండగా నిలిచారు. ఇటువంటి అనాగరిక చర్యలు మానుకోవాలని హితువు పలికారు లేదంటే ప్రజా ఉద్యమాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని. తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్చరించారు.

## ఇది అంకెల గారడి బడ్జెట్: ముద్దరబోయిన



మంత్రి బుగ్గన అంకెల గారడి బడ్జెట్ను ప్రవేశపెట్టారని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసన సభ్యులు ముద్దరబోయిన.వెంకటేశ్వరరావు విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ పై ఆయన స్పందించారు. బడ్జెట్లో రెవెన్యూ లోటు 22316 కోట్లు పేర్కొన్న బుగ్గన ప్రతి సంవత్సరం లక్షల కోట్ల రూపాయలు రుణాలు ఎందుకు చేస్తున్నా రో ప్రజలకు చెప్పాలన్నారు. ఎప్పుడు పేలుతుం దో తెలియని రాష్ట్ర ఆర్థిక బుగ్గ ప్రజలను కలవరపెడుతోందని ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక స్థితిపై శ్వేత పత్రం విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. వ్యవ సాయానికి బడ్జెట్లో చూపిన అంకెలకు వాస్తవ ఖర్చుకు పొంతన లేదన్నారు. గత సంవత్సరం కూడా 3000 కోట్ల రూపాయలతో ధరల స్థిరీ కరణ నిధిని ఏర్పాటు చేశామన్న రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన నిత్యావసర సరుకుల ధరలను ఎందుకు నియంత్రించలేకపో యారన్నారు. రాష్ట్ర బడ్జెట్లో అంకెల గారడితో ప్రజలను మోసం చేయడం కాదని వాస్తవంగా ప్రయోజనాలను ప్రజలకు అందించాలన్నారు. ప్రతి సంవత్సరం పన్నుల పెంపులో ఆంధ్రప్రదేశ్ రికార్డులు సాధిస్తుందని టిడిపి హయంలో ఎటువంటి పన్నులు పెంచకుండా మెరుగైన పాలన అందిస్తే రాష్ట్ర ప్రజలపై మోపలేని భారాన్ని మోపుతున్న జగన్ రెడ్డి ప్రభుత్వం మరోవైపు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేస్తూ మీటర్ నొక్కి ఏ ఖాతాలకు జమ చేస్తుందో అర్థం కాని పరిస్థితి ఉందనీ ఆయన విమర్శించారు.

## టిడిపి కార్యాలయంలో అమరజీవి జయంతి వేడుకలు



ఏలూరు జిల్లా టీడీపి కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు. 121 వ జయంతి వేడుకలు ఏలూరు జిల్లా టీడీపి కార్యాలయ కార్యదర్శి పాలి ప్రసాద్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ముందుగా పొట్టి శ్రీరాములు. చిత్ర పటానికి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ గన్ని. వీరాంజనేయులు, ఏలూరు నియోజకవర్గం ఇంచార్జి బడేటి. రాధాకృష్ణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గన్ని వీరాంజనేయులు, ఏలూరు నియోజకవర్గం ఇంచార్జి శ్రీ బడేటి. రాధాకృష్ణ మాట్లాడుతు పొట్టి శ్రీరాములు పోరాటం ఆయన చేసిన దీక్ష ఫలితంగా ఆంధ్ర రాష్ట్రము ఆవిర్భవించింది అని, ఆయన ఆశయాలకు అనుగుణంగా నడవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నియోజక వర్గం ఇంచార్జి బడేటి రాధాకృష్ణ ,పాలి ప్రసాద్ గూడవల్లి వాసు, నెరుసు గంగరాజు,చోడే వెంకటరత్నం, మద్దుల జనార్ధనరావు, ఏలూరు నగర తెలుగుమహిళ అధ్యక్షరాలు శ్రీమతి తవ్వా అరుణకుమారి.శ్రీమతి పిల్లారిశెట్టి సంధ్య, వేముల రంగమ్మ, సంతోషి, తవ్వ స్వరాజ్య లక్ష్మి, గ్రంధి పద్మజ వాణి, గ్రంధి. వెంకట సత్యవతి, గ్రంధి ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

## వరుపుల రాజా సంతాప సభకు హాజరైన నాయకులు



దివంగత నేత కీ.శే వరుపుల రాజా సంతాప సభకు హాజరై వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులందరికి ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ మంత్రి జోన్–2 ఇంచార్జ్ ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రు, కాకినాడ జిల్లా టీడీపీ ఇంచార్జ్ బండారు సత్యనారా యణ మూర్తి, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యనమల కృష్ణుడు, పొల్నాటి శేషగిరిరావు, జిల్లా టీడీపీ నాయకులు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ప్రత్తిపాడులో వరుపుల రాజా సంతాప సభ



దివంగత నేత స్వర్గీయ వరుపుల రాజా సంతాప సభ ప్రత్తిపాడులో నిర్వహించారు. ఈ సభకు నియోజకవర్గం నుండే కాకుండా జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో టీడీపీ శ్రేణులు హాజరయ్యారు. మాజీ మంత్రులు యనమల రామకృష్ణుడు, ప్రత్తిపాటి పుల్లారావు, అయ్యన్న పాత్రుడు, మాజీ ఎమ్మెల్యేలు వంగల పూడి అనిత, జ్యోతుల నెహ్రూ, వర్మ, దాట్ల సుబ్బరాజు, వరుపుల సుబ్బారావు, ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్ర రావు రెడ్డి సుబ్రహ్మ ణ్యం,జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. రాజా సతీమణి సత్యప్రభను గెలిపించుకోవాల్సిన బాధ్యత నియోజకవర్గ టీడీపీ శ్రేణులు పై ఉందని శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణ అన్నారు.

## బుగ్గన ఆర్థిక మంత్రి కాదు..అప్పుల మంత్రి



ఆంధ్ర ప్రదేశ్ని అప్పుల ప్రదేశ్గా మార్చిన ఘనత బుగ్గనది అని ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు విమర్శించారు. అప్పుల మంత్రి ప్రవేశ పెట్టిన అప్పు బడ్జెట్ 2 లక్షల 79 వేల 279.27 కోట్లు అని, అప్పు ఎంత తెచ్చాడో తెలియదు. అప్పు ఎంత ఖర్చైందో తెలియదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పు కోసం లేని జిడిపిని పెంచి ఆర్థిక సంస్థలను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. చేసిన అప్పు 9లక్షల కోట్లు అయితే బటన్ నొక్కుడు ద్వారా ఇచ్చింది 2 లక్షల కోట్లు అని మిగతా 7 లక్షల కోట్లు ఏమైనట్లు అని ప్రశ్నించారు. వ్యవసాయరంగానికి కేటాయింపులే తప్ప వాడింది సున్నా అని అందుకే చాలా చోట్ల పంట విరామం అని రైతుల అగచాట్లు, ఆత్మహత్యలు ఎక్కువుతున్నాయన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



బడ్జెట్‌లో వాస్తవాలు లేవని అడిగితే తెలుగుదేశం సభ్యుల్ని సస్పెండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన చిట్ట చివరి బడ్జెట్ కూడా మోసపూరితమే.

- అచ్చెన్నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు

# బచ్చుల అర్జునుడు పార్టీకి అంకిత భావంతో పనిచేశారు

## మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు



ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు స్వర్గీయ బచ్చుల అర్జునుడు చిత్రపటానికి పార్టీ నేతలతో కలిసి పూలమాలవేసి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతున్నారని, 1995నుంచి 2000వరకు బందరుకోట పీఏసీఎస్ అధ్యక్షుడిగా పనిచేసి కేడీసీసీబి వైస్‌చైర్మన్‌గా వ్యవహరించారని టీడీపీ తరుపున 2000 సంవత్సరం నుంచి 2005 వరకు మచిలీపట్నం మునిసిపల్ చైర్మన్ గా పనిచేశారని, 2014 నుంచి టీడీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. 2017లో శాసనసభ్యుల కోటాలో టీడీపీ తరపున ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. ఎమ్మెల్సీగా కొనసాగుతూనే 2020వ సంవత్సరం వరకు జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా పనిచేశారు. 2020లో టీడీపీ కేంద్ర క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. రెండేళ్లక్రితం గన్నవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా పార్టీ నియమిస్తే పార్టీ కార్యాలయం నిర్మాణం చేపట్టి అక్కడ పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగిస్తూ వచ్చారని గుర్తు చేశారు. పార్టీలో వివిధ హెూదా ల్లో పనిచేసినా అందరితో ఎంతో స్నేహభావంతో ఉండేవారని గుర్తు చేశారు.

# ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి - ఇదేం ఖర్మ మన గురజాలకి



"ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా దాచేపల్లి మండలం భట్రుపాలెం గ్రామంలో గురజాల మాజీ శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల నడుమ "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి - ఇదేం ఖర్మ మన గురజాలకి" అనే పేరిట ప్రోగ్రాంని భారీ ఎత్తున నిర్వహించడం జరిగింది. యరపతినేని శ్రీనివాసరావు భట్రుపాలెం గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను, వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ పనితీరును, వారి వైఫల్యాలను ప్రజలకు వివరించి, వారి వద్ద నుండి అభిప్రాయ సేకరణ చెయ్యడం జరిగింది. అలాగే "ఇదేం ఖర్మ మన గురజాలకి" అనే నినాదంతో గురజాల నియోజకవర్గంలో 9 మంది తెలుగుదేశం పార్టీ నాయకులను హత్య చెయ్యడం, అన్నెం పుణ్యం ఎరుగని 8 మంది చిన్నారులు వైసిపి వాళ్ళు చేసిన అక్రమ క్వారీ గంతల్లో పడి చనిపోవడం, వైసిపి వాళ్లు బీసీ,ఎస్సీ, ఎస్టీ, ఓసి, మైనారిటీలపై దాడులు చెయ్యడం, 40 మంది కాళ్లు, చేతులు విరగ్గొట్టి వారిని గ్రామంలో ఉండకుండా బయట గ్రామాల్లో ఉండేట్లు చేసి వారి పంట పొలాలను బీడులుగా ఉంచడం, గురజాల నియోజకవర్గంలో ఇలాంటి అనేక సమస్యల గురించి యరపతినేని పాంప్లెట్ల రూపంలో ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# మహిళల పంతం.. జగన్ పాలన అంతం



చిలకలూరిపేట నియోజకవర్గ మహిళా నేతలు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశానుసారం, మాజీ మంత్రివర్యులు, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారి పిలుపు మేరకు, చిలకలూరిపేట పట్టణంలోని, 28వ వార్డులో గల రాగన్నపాలెం యందు తెలుగుదేశం పార్టీ మహిళా నేతల ఆధ్వర్యంలో "మాటా-మంతి" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చిలకలూరిపేట నియోజకవర్గ మహిళా నేతలు, వార్డులోని మహిళల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళా నేతలు మాట్లాడుతూ, జగన్ పాలనలో మద్యం ఏరులై పారుతోందని, మద్యం కారణంగా ఆడవారిపై దాడులు పెరుగుతున్నాయని, జగన్ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని పేర్కొన్నారు . జగన్ పాలన అంతానికి మహిళలంతా పిడికిలి బిగించి శపథం చేయాలని కోరారు. జగన్, ప్రజల బాగోగుల గురించి పట్టించుకోవడం లేదని తెలిపారు. జగన్ ఇచ్చిన హామీల్లో ఒక్క హామీ అయినా నెరవేర్చారా? అని ప్రశ్నించారు. ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని తెలిపారు. పిడికిలి బిగించి మహిళలంతా ఒక శపథం చేయాలి "మహిళల పంతం.. జగన్ పాలన అంతం అంటూ పోరాడాలి" అని చిలకలూరిపేట నియోజకవర్గ మహిళా నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా, చిలకలూరిపేట నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మి, తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా తెలుగు మహిళ కార్యదర్శి షేక్ గౌస్యా, టౌన్ మహిళా అధ్యక్షురాలు అద్దంకి అనిత భాయి, టౌన్ మహిళా ప్రధాన కార్యదర్శి రాయి పద్మ, పార్టీ నాయకురాలు మద్దుమాల మేరి, శెట్టి కేదరాజేశ్వరి.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు.

## రాష్ట్ర బడ్జెట్ మొత్తం అంకెల గారడి



రాష్ట్ర బడ్జెట్ మొత్తం అంకెల గారడి గానే ఉందని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని ఆరోపించారు.రాష్ట్రంలో ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించే దిశగా ఆంధ్రప్రదేశ్ పయనిస్తోందన్నారు. జగన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రానికి పదిన్నర లక్షల కోట్ల రూపాయలు ఆదాయం వచ్చిందన్నారు.పేదల సంక్షేమానికి లక్షన్నర కోట్లు మాత్రమే ఖర్చు పెట్టినట్లు ప్రభుత్వం చెప్తోంది.మిగిలిన ఆదాయం ఏమైందని ప్రశ్నించారు.నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే.. రాష్ట్ర అప్పులు ఎన్ని అనే విషయంపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాలుగేళ్లలో 9లక్షల కోట్లపై చిలుకు అప్పులు చేశారని మండిపడ్డారు. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు.



## వైసిపి పాలనలో "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి"

జగన్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి తిరోగమనంలో పయనిస్తుందని పల్నాడు జిల్లా టీడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు అన్నారు. బుధవారం ఈపూరు మండలంలోని ఊడిజెర్ల గ్రామంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా జీ.వి.ఆంజనేయులు హాజరై ఇంటింటికి తిరిగి జగన్ రెడ్డి ఆరాచక పాలన తీవ్ర సంక్షోభానికి దారితీస్తుందని ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల, గ్రామ టీడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



దళితుల కోసం అణగారిన వర్గాల కోసం పొట్టి శ్రీరాములు ఎన్నో పోరాటాలు చేశారు. పొట్టిశ్రీరాములు మరణించి 65 ఏళ్ల గడుస్తున్నా భారతరత్నను సాధించలేకపోవడం దురదృష్టకరం.
– మాలేపాటి సుబ్బనాయుడు, కావలి నియోజకవర్గ ఇంచార్జి

# తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపును తెచ్చిన ఘనుడు : అబ్దుల్

అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలవేసి నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ అబ్దుల్ అజీజ్ నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ...గతంలో ఆంధ్రులు మద్రాశీలుగా పిలవబడేవారని, అటువంటి పరిస్థితుల్లో పొట్టి శ్రీరాములు తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారని, ఆ గుర్తింపు సామాన్యంగా రాలేదని ఆయన ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పిస్తే వచ్చిన గుర్తింపని అన్నారు. పొట్టి శ్రీరాములు మహాత్మా గాంధీకి అత్యంత ప్రియమైన శిష్యుడని, ఆయనతో కలిసి ఉప్పు సత్యాగ్రహం క్విట్ ఇండియా మూమెంట్లలో పాల్గొన్నారని, స్వాతంత్ర సమరంలో భాగంగా జైలు శిక్ష అనుభవించారని తెలిపారు. పొట్టి శ్రీరాములు లాంటివారు మరో 11 మంది ఉండి ఉంటే కేవలం ఏడాది కాలంలో బ్రిటిష్ వారిని తరిమి కొట్టి స్వాతంత్రం తెచ్చేవారమని మహాత్మా గాంధీ చెప్పిన విషయాలను గుర్తు చేశారు. నెల్లూరులో పొట్టి శ్రీరాములు కులమతాల కతీతంగా ప్రతి ఒక్కరి ఇంట్లో భోజనం చేసేవారని, దళితుల కోసం అనగారిన వర్గాల కోసం ఎన్నో పోరాటాలు చేశారని, మూలపేటలోని వేణుగోపాలస్వామి దేవస్థానంలోకి గిరిజనులను అనుమతించాలని ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని తెలిపారు. దైవత్వం కులమతాలకతీతంగా ఉండాలని గిరిజనులను దేవస్థానంలోకి అనుమతించే వరకు ఆయన పోరాటాన్ని ఆపలేదని, అంతే కాక దళితులకు ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేసి వారికి సమస్యలు పరిష్కరించాలని ఆమరణ నిరాహార దీక్ష చేశారని తెలిపారు. అందరూ కలిసి ఉంటేనే సమాజం అవుతుందని ప్రతి ఒక్కరితో కలిసి నడవాలన్న, సమానమైన గౌరవం కల్పించాలన్న ఆలోచనలు పొట్టి




శ్రీరాములు జీవితం నుంచి గ్రహించవచ్చని తెలిపారు. మనం పోరాటం చేయాల్సింది కులం కోసం కాదని సమాజం కోసం పోరాటం చేయాలని, అంతే కాకుండా భావితరాలకు పొట్టి శ్రీరాములు జీవితం తెలియపరచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆయన మరణించి 65 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ భారతరత్న పురస్కారాన్ని సాధించలేకపోవడం దురదృష్టకరమని అన్నారు. కార్యక్రమంలో బ్రహ్మం గుప్త, దర్శి హరి కృష్ణ, రాజా నాయుడు, కంటే సాయి, జలదంకి సుధాకర్, మిర్చి రవి, సుబ్రహ్మణ్యం, మాదాల కొండల రావు తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవికి ఘన నివాళి



బాషా ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు, ఆంధ్ర రాష్ట్ర అవతరణ కొరకు అమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన మహనీయులు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాను సారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాల యం నందు జయంతి కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లా డుతూ మద్రాసు ప్రెసిడెన్సీలో మనం మద్రాసీ యులుగా పిలవబడే వారమనీ తెలుగువారి కి ప్రత్యేక గుర్తింపు రావాలని, 58 రోజులు ఆమరణ దీక్ష చేసి, తెలుగు వారి కోసం ప్రాణాలను అర్పించిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. పొట్టి శ్రీరాములు తెలుగువారు ఐకమత్యంగా ఉండాలని ఆకాంక్షించి, రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి, వారి అభివృద్ధికి కృషి చేస్తే జగన్మోహ న్ రెడ్డి మాత్రం రాజధాని పేరుతో ప్రాంతాల ను విభజించి, తగాదాలు పెడుతు న్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తున్నారని, ఇదంతా మహనీ యులు శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాల ను తుంగలో తొక్కటం వారికి వ్యతిరేకంగా పనిచేయటమేనని ఆయన అన్నారు.

# అంకెల గారడి బడ్జెట్: నరసింహయాదవ్



వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడి చేసిన బడ్జెట్‌గా తెలుస్తుందని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు జి నరసింహ యాదవ్ అన్నారు. ఈ బడ్జెట్లో వాస్తవంగా కేటాయించిన కేటాయి ంపులకు ఖర్చు పెట్టే కేటా యింపులకు చాలా వ్యత్యాసం గత బడ్జెట్లో కనపడిందని, కొన్ని కేటాయింపులలో 60 శాతం నిధులు కూడా ఖర్చు చేయని పరిస్థితి గత బడ్జెట్లో మనం చూశామని ఆయన అన్నారు. ఈసారి బడ్జెట్లో చూపిన విధంగా రాబోవు సంవత్సరంలో ఎక్కడా ఖర్చు పెట్టే పరిస్థితులు లేవని, వాస్తవాన్ని చూస్తే ఈ రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిన చరిత్ర జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన దుయ్యబట్టారు. మీరు తెచ్చిన అప్పులు రాబోవు తరాలపై భారీగా అప్పుల ఊబిలో ఈ రాష్ట్రం కూరుకుపోయి ఆర్థిక ఎమర్జెన్సీ విధించే పరిస్థితులు నెల కొంటాయని తెలియజేయుచున్నాము అని అన్నారు. అదేవిధంగా బలహీనవర్గాల వారికి ఈ బడ్జెట్లో చూపిన కేటాయింపులు ఆశించిన స్థాయిలో లేవని, గతంలో కూడా బలహీన వర్గాల కి కేటాయింపులు భారీగా చూపించి వాటిని దారి మళ్ళించారని ఆయన అన్నారు. ఈ బడ్జెట్ వల్ల రాష్ట్ర ప్రజలకు వనగూడింది ఏమీ లేదు వాస్తవాలనే అద్దం పట్టే విధంగా బడ్జెట్ రూపకల్పన జరగాలే కానీ ప్రజల్ని మభ్య పెట్టే విధంగా బడ్జెట్ రూపకల్పన జరగకూడదు అనే సత్యాన్ని పక్కన పెట్టింది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని ఆయన అన్నారు.

# దళితులకు అన్యాయం చేస్తున్న జగన్ : నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత దళితులపై తీవ్ర వివక్ష చూపిస్తూన్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దుయ్యబట్టారు. బిక్కవోలు టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నల్లిమిల్లి మాట్లాడుతూ ఎన్నికల ముందు దళితులకు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి తరువాత దళితులను పక్కన పెట్టడం జరిగిందని, గతంలో ఎన్నో ప్రభుత్వాలు.ఎన్నో ఏళ్ళుగా నిధులు మంజూరు చేసి, ఎన్నో పథకాలు పెట్టి దళితుల సంక్షేమం కోసం కృషి చేయడం జరిగిందని ఆయన అన్నారు. కానీ ఈవేళ జగన్మోహన్ రెడ్డి వచ్చిన తరువాత ఎస్సిల అభ్యున్నతికి సంబం ధించి దళితుల అభ్యున్నతికి సంబంధించి ఏవైతే 27 పథకాలు ఉన్నాయో వాటన్నింటిని రద్దు చేయడం జరిగిందని అన్నారు. ఎస్సి కార్పొరేషన్ కూడా బడ్జెట్ లో నిధులు కేటాయించి ఎస్సిల అభ్యున్నతికి కృషి చేయడం జరిగేది కానీ అటువంటిది ఎస్సి కార్పొరేషన్ నిధులను నవ రత్నాలకు మళ్లించిన ఘనత జగన్మోహన్ రెడ్డిది. ఎస్సి సబ్ ప్లాన్ అనేది దళితుల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేయడం జరిగింది కానీ అటువంటి ఎస్సి సబ్ ప్లాన్ నిధులు ఏమైపోయాయో తెలియని పరిస్థితిలో ఉన్నామని ఆయన అన్నారు. డాక్టర్ సుధాకర్ దగ్గర నుంచి విధి సుబ్రహ్మణ్యం వరకు దళితులపైన ఎన్ని దాడులు జరిగియో, ఎన్ని హత్యలు జరిగాయో ఈ రాష్ట్ర ప్రజానీకానికి తెలుసు. ఈవేళ దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఈ రోజు దళితులకు అన్యాయం చేయడం జరిగిందన్నది వాస్తవమైన విషయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/



> టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేద్దాం. యువత ఉత్సాహంగా పాల్గొనాలి.
>
> - పల్లె రఘునాథరెడి, మాజీమంత్రి

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగధనుడు



కడప నగరంలోని గోకుల్ సర్కిల్ వద్ద గల అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి 123 వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వి.ఎస్ అమీర్ బాబు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని ఈ రాష్ట్రం కోసం 58 రోజులు అమర నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను తునాప్రాయంగా భావించి అసలు బాషాడని ఆయన చేసిన త్యాగము ఎప్పటికీ మరువలేనిదని అంతేకాకుండా తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పొట్టి శ్రీరాములుగారు చేసిన త్యాగం అనితరసాధ్యం. ఆంధ్రులు అభివృద్ధిని సాధించి దేశంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టినప్పుడే శ్రీరాములు ఆత్మార్పణకు విలువ చేకూరుతుంది. శ్రీరాములు జయంతి సందర్భంగా ఆ అమరజీవి స్మృతికి నివాళుల. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు సానపురెడ్డి శివ కొండారెడ్డి నగర ప్రధాన కార్యదర్శి జల తోటి జయకుమార్ పార్లమెంట్ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు వినోద్ కుమార్ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి సానపురెడ్డి రవిశంకర్ రెడ్డి రాష్ట్ర నాయకులు కొమ్మలపాటి సుబ్బరాయుడు సి ఎస్ నాసర్ ఆలి తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్ పార్లమెంట్ బీసీ నాయకుడు బుర్రి రెడ్డయ్య యాదవ్ రమేష్ బాబు మురికి నాటి రామాంజనేయులు బుల్లెట్ సయ్యద్ నూర్ తదితరులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలి: పల్లె



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేద్దామని మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి పిలుపునిచ్చారు. ఆయన నల్లమాడలో మండల కన్వీనర్ మైలే శివశంకర్ నివాసం వద్ద, ఓబుళదేవరచెరువులోని టీడీపీ కార్యాలయంలో, అమడగూరులో చౌడేశ్వరీ దేవి కళ్యాణమండపంలో సమావేశాలు నిర్వహించి మాట్లాడారు. ఈనెల 21న నల్లమాడ మండలంలోని పుగలంపల్లి వద్ద నారాలోకేష్ పాదయాత్రకు ఘనస్వాగతం పలకాలన్నారు. రాత్రి వణుకువారిపల్లి వద్ద బస చేస్తారన్నారు. అయితే 22, 23, 24 తేదీల్లో పాదయాత్ర ఉండదన్నారు. తిరిగి 25న ప్రారంభమై ఓబుళదేవరచెరువు వద్ద రైంబో పాఠశాల ఎదురుగా మాజీ జడ్పీటీసీ పిట్టా ఓబులరెడ్డి పొలంలో బహిరంగ సభ ఉంటుందన్నారు. రాత్రి సున్నంపల్లి వద్ద బస చేస్తారన్నారు. 26న ఉదయం ప్రారంభమై పగడాలపల్లివద్ద భోజనం అనంతరం విద్యార్థులతో బీసీ, ఇతర సంఘాలతో ముఖాముఖి ఉంటుందన్నారు. అనంతరం ఓడీసీ మండల సరిహద్దు బోయపల్లి వరకు పాతయాత్ర కొనసాగి, పెనుకొండ నియోజక వర్గంలోకి ప్రవేశిస్తుందన్నారు. పాదయాత్ర ప్రారంభం నుంచి మండల సరిహద్దు దాటే వరకు యువత ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. నల్లమాడ సమావేశంలో, మండల కన్వీనర్ మైలే శివశంకర్, మాజీ కన్వీనర్ కేశరెడ్డి, పులగంపల్లి సర్పంచ ప్రభాకర్‌రెడ్డి, సామకోటి ఆదినారాయణ, బుట్టి నాగభూసణంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం



తాజా రాజకీయాలు,రాష్ట్రంలోని నియోజకవర్గంలోని, పరిస్థితుల పై తెలుగుదేశం పార్టీ నేతలు అనుబంధ సంఘాల నాయకులు క్లస్టర్ యూనిట్ బూత్ ఇం చార్జ్‌లతో అమరావతి మండల తెలుగుదేశంపార్టీ విస్తృత స్థాయి సమావేశం. ప్రజాసమస్యలు, పార్టీ సంస్థాగత నిర్మాణం అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. బూత్ కన్వీనర్లు ఓటరు లిస్టులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అప్రమత్తతతో వ్యవహరించాలి. ఎన్నికలకు సిద్ధంగా ఉండేలా నేతలకు దిశానిర్దేశం. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ హాజరయ్యారు ముందుగా నాయకులతో కలిసి తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో శ్రీధర్ తెలుగుదేశంపార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని నేతలకు సూచించారు. బూత్ కన్వీనర్లు ఓటరు లిస్టులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అప్రమత్తతతో వ్యవహరించాలని కోరారు. ఓటర్ వెరిఫికేషన్ పక్కాగా అందరూ చేపట్టాలని. ప్రతి ఓటు చాలా విలువైనదని గుర్తు చేశారు. వైకాపా నేతలు అధికార బలంతో ఓట్లను ఎలా పడితే అలా చిన్నాభిన్నంగా జాబితాలలో పొందుపరిచారు. చేరికలు, తొలగిం పులు, డబుల్ ఎంట్రీలపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలి. గ్రామస్థాయిలో పోరాటం చేయాలని పార్టీ నేతలకు సూచించారు. రాష్ట్రంలో వైసీపీ పాలనతో అన్ని వర్గాలు తీవ్రంగా నష్టపోయాయి.జగన్ పాలనలో నలిగిపోతున్న ప్రజలకు న్యాయం జరిగేలా నేతల పనితీరు ఉండాలని సూచించారు. వైకాపా పాలనలో అన్నివర్గాలకు అన్యాయం. రైతుల సమస్యలు,నిత్యావసర ధరల పెరుగుదల, ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ సంక్షేమ పథకాలలో కోత,ప్రజలకు వివరించి క్షేత్ర స్థాయి పోరాటాలు చెయ్యాలన్ని సూచించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



## చిరస్మరణీయుడు పొట్టి శ్రీరాములు

శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం బాలాజీ నగర్ లో ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు సుదీర్ఘంగా ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా తెదేపా కార్యాల యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ గుండుమల తిప్పేస్వామి గారు శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

కర్నూలులో టీడీపీ కార్యాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పొట్టి శ్రీరాములు అమర హై అంటూ నినాదాలు చేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివని కొనియాడారు.





పుట్టపర్తి నియోజకవర్గంలో జరిగే నారా లోకేష్ యువగళం పాదయాత్ర నిర్వహణపై పుట్టపర్తి టీడీపి ఆఫీస్‌లో టీడిపి నాయకులు, కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం ప్రాణాల్నే పణంగా పెట్టిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఉద్యమించిన మహనీయుడి ఆశయసాధనకి కృషి చేయడమే అమరజీవికి మనమిచ్చే ఘననివాళి. – నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

# టిడిపి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి







రాష్ట్ర వ్యాప్తంగా పొట్టి శ్రీరాముల జయంతి వేడుకలు టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీ రాముల చేసిన త్యాగం మారపురానిదని, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. పొట్టి శ్రీరాముల చిత్రపటాలకు, విగ్రహాలు పూలదండలతో నివాళు లర్పించారు.

**మడకశిరలో...**

శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలోని టిడిపి పార్టీ గురువారం పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు సుదీర్ఘంగా అమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడు అన్నారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కృషిచేసి ఆంధ్రప్రదేశ్ రావడానికి పొట్టి శ్రీరాములు కృషి చేశారన్నారు. అనంత పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోటిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**కర్నూలులో ...**

టీడీపీ కార్యాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు అమర హై అంటూ నినాదాలు చేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కావలిలో..**

కావలి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అమరజీవికి ఘన నివాళులర్పించారు. బాషా ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు, ఆంధ్ర రాష్ట్ర అవతరణ కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి అశువులుబాసిన మహనీయుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం జయంతి కార్యక్రమం నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ మద్రాసు ప్రెసిడెన్సీలో మనం మద్రాసీయులుగా పిలవబడే వారమని. తెలుగువారికి ప్రత్యేక గుర్తింపు రావాలని 58 రోజులు ఆమరణ దీక్ష చేసి. తెలుగు వారి కోసం ప్రాణాలను అర్పించిన మహనీయులు పొట్టిశ్రీరాములు అని కొనియాడరు. తెలుగువారు ఐకమత్యంగా ఉండాలని ఆకాంక్షించి, రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి, వారి అభివృద్ధికి కృషి చేస్తే జగన్మోహన్ రెడ్డి మాత్రం రాజధాని పేరుతో ప్రాంతాలను విభజించి, తగాదాలు పెడుతున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తున్నారని, ఇదంతా మహనీయులు శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను తుంగలో తొక్కటమని, వారికి వ్యతిరేకంగా పనిచేయటమేనని అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, కావలి పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ప్రసాద్, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఉప్పుటూరు బాల గురుస్వామి, పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు పోతుగంటి శ్రీకాంత్, చవల రామకృష్ణ, కోట రమేష్, కటకం రాము, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దావులూరి దేవకుమార్, తదితరులు పాల్గొన్నారు.

**భీమవరంలో..**

ఆంధ్రుల అమరజీవి స్వర్గీయ పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో భీమవరం పట్టణ ఆదివారం బజారులోని స్వర్గీయ పొట్టి శ్రీరాములు విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలువేసి ఘననివాళి అర్పించారు. ఈసందర్భంగా డ్వాక్రా అంగన్వాడీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మెరగాని నారాయణమ్మ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన పొట్టి శ్రీరాములను మరువకూడదన్నారు. రాష్ట్ర కార్యదర్శి వెండ్ర శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమర నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భముగా స్మరించుకుంటూ వారికి నివాళులర్పిస్తున్నామని తెలిపారు.

## లోకేష్‌ను కలిసేందుకు సైకిల్ పై బయలుదేరిన దివ్యాంగుడు



ఏలూరు జిల్లా కైకలూరుకు చెందిన టిడిపి కార్యకర్త దివ్యాంగుడైన పోతుల రాఘవేంద్ర యువగళం పాదయాత్రలో ఉన్న నారా లోకేష్‌ను కలిసేందుకు సైకిల్‌పై గురువారం అద్దంకి పట్టణానికి చేరుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ లోకేష్‌ను కలిసేందుకు అంగవైకల్యాన్ని సైతం లెక్కచేయకుండా సైకిల్ పై బయలుదేరినట్లు చెప్పాడు. వినుకొండకు చెందిన వైసిపి వాళ్లు తన సైకిల్ ను కాల్వలో పడేసి దుర్మార్గంగా వ్యవహరించారని అతను ఆరోపించాడు. తెలుగుదేశం పార్టీ హయాంలో జగన్ పాదయాత్రను ఇలాగే అడ్డుకున్నారా అంటూ రాఘవేంద్ర ప్రశ్నించాడు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు.

## క్రమశిక్షణకు మారుపేరు బచ్చుల అర్జునుడు



క్రమ శిక్షణకు మారుపేరు బచ్చుల అర్జునుడు అని రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు అన్నారు. గురువారం పెడన బస్టాండ్ సెంటర్లో గల పార్టీ స్థూపం వద్ద బచ్చుల అర్జునుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ అర్జునుడు అకుంఠిత దీక్ష, పట్టుదల, ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు అనుముల పూర్ణచంద్ర రావు, వెలికట్ల ప్రసాద్, సేనాపతి అజయ్, ఆయుబ్ ఖాన్, ఖలీల్ భాష, దాదా, వంకా ప్రసాద్, రౌతుల పైడిరాజు, బి. వి సురేష్, వంగపాటి నాగరాజు, బన్ను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిని బహిష్కరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు



వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైసిపిని బహిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు. ఆయన ఫేస్‌బుక్ ద్వారా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. నూతన గవర్నర్‌తో అసెంబ్లీ సాక్షిగా అసత్యాలు చెప్పించటం టిడిపి శాసన సభ్యులు ప్రభుత్వాన్ని ప్రశ్నించటం తప్పా? అని ప్రశ్నించారు. అసత్యాలు చెప్పించిన మీకు నిజాలు చెప్పే ధైర్యం ఉంటే సరిదిద్దుకునే ప్రయత్నం చేసేవారని ఎద్దేవా చేశారు. నిజాలు చెప్పే ధైర్యం లేకనే టిడిపి ఎమ్మెల్యేలు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడులను సమావేశాలు అయ్యే వరకు సస్పెండ్ చేశారని విమర్శించారు. అసత్యాలు అబద్ధ ప్రచారాలతో అధికారంలోకి వచ్చిన మిమ్మలిని రాజకీయాల నుండి బహిష్కరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. చేతనైతే మీరు చెప్పేవి సత్యాలు అయితే మా ఎమ్మెల్యేలతో అసెంబ్లీ సాక్షిగా చర్చకు రావాలని డిమాండ్ చేశారు.

# సంపాదకీయం



పార్టీ పాటలు

## సీఎం జగన్‌కు ఓటమి భయం

సీఎం జగన్ ఇటీవల బహిరంగ సభల్లో చేస్తున్న ప్రసంగాలను నిశితంగా గమనిస్తే ఆయనకు ఓటమి భయం పట్టుకున్నట్టు కనిపిస్తోంది. రానున్న ఎన్నికలు కులాల మధ్య కాదు పేదలు, పెత్తందారుల మధ్య జరిగేవి అని కొత్త పల్లవి అందుకున్నారు. చెడిపోయిన రాజకీయ వ్యవస్థతో పోరాటం చేస్తున్నానని ఇటీవల అన్ని బహిరంగ సభల్లో ఒకే స్క్రిప్టు చదువుతున్నారు. తనకు సొంత మీడియా, టీవీ ఛానళ్లు లేవంటూ జీద పలుకులు పలుకుతున్నారు. మరి ఈ రెండు మీడియా సంస్థలు ఎవరివో స్పష్టం చేయకపోవడం ఆశ్చర్యంగా ఉంది. విలువలు, విశ్వసనీయతలకు తానే ప్రతిరూపంగా చాటుకుంటూ ప్రజలను మభ్యపెడుతున్నారు. నిజాలు మాట్లాడటం మర్చిపోయి, అబద్ధాలు అర్ధసత్యాలు మాట్లాడడం ఆయనకు బాగా అలవాటే. ప్రతిపక్షాలు ఎక్కడ ఏకమైపోతాయోనని, తన అధికారం ఎక్కడ చేజారి పోతుందన్న భయం జగన్‌ను వెన్నాడుతుందనటంలో సందేహం లేదు. అందుకే 175 నియోజకవర్గాల్లో ఒంటరిగా పోటీ చేసి గెలిచే ధైర్యం ఉందా అంటూ ప్రతిపక్షాలకు సవాళ్లు విసురుతున్నారు. ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని. పొరపాటు జరిగితే నష్టపోయేది ప్రజలేనని సీఎం జగన్ చెబుతున్నా మాటల్లో వాస్తవం ఉంది. వైసిపి పాలన పుణ్యమా అంటూ ఇప్పటికే రాష్ట్రం అన్ని రంగాల్లో నష్టపోయింది. జగన్ చెప్పినట్టు ప్రజలు బాగా ఆలోచించి మంచి నిర్ణయం తీసుకొని వచ్చే ఎన్నికల్లో ఓటు వేయకపోతే నిజంగా నష్టపోయేది రాష్ట్ర ప్రజలేనన్నది సుస్పష్టం. పొత్తులు పెట్టుకోవడమన్నది ఆయా రాజకీయ పార్టీల సొంత వ్యవహారం. ఓటమి భయం ఉన్నప్పుడు వైసిపి కూడా తనతో కలిసి వచ్చే పార్టీలతో జత కట్టవచ్చు. ఫ్యాక్షనిస్టు, అహంకార పూరిత మనస్తత్వం, 151 సీట్లు గెలిచామన్న ధీమా జగన్ చేత ఈ పని చేయించలేదు. ఈసారి ఎన్నికల్లో 175 సీట్లు ఎందుకు గెలవలేమని బహిరంగంగా జగన్ అంటున్నారంటే అందులోని అంతర్యం అర్థం చేసుకోవచ్చు. మొత్తానికి మొత్తం స్థానాలను ఒక పార్టీ గెలవడం ప్రజాస్వామ్య చరిత్రలో ఎక్కడ లేని వింతగా చెప్పాలి. నిజం చెప్పాలంటే రాష్ట్రంలో జగన్ ఒంటరి వాడయ్యారు. వైసీపీ పార్టీకి గాని ప్రభుత్వానికిగాని నైతిక మద్దతు ఇచ్చే పార్టీ ఒక్కటి లేదన్నది వాస్తవం. విడివిడిగా పోటీ చేయాలనే పదేపదే జగన్ అంటున్నారంటే ఆయనకు ఓటమి భయం పట్టుకున్న మాట మాత్రం అక్షరాల నిజం. మేము సింగల్‌గా వస్తాం. మీరు గుంపులు, గుంపులుగా రండి అంటూ అనేక సందర్భాల్లో మంత్రులు, వైసిపి పార్టీ నేతలు రెచ్చగొట్టేవారు. మరిప్పుడు స్వరం మార్చి విడివిడిగా పోటీ చేయాలంటూ ప్రతిపక్షాలను కవ్విస్తున్నారు. వైసీపీ నేతలు ఉన్మాద చర్యలే ప్రతిపక్షాలు ఏకం కావడానికి దోహదం చేస్తున్నాయనడంలో ఎటువంటి అనుమానం లేదు. ప్రతిపక్షాలు తమ తమ కార్యక్రమాలను కొనసాగించకుండా జీవో నంబర్ 1 తెచ్చి అణచి వేయాలని చూడటం, అడ్డంకులు, ఆటంకాలు కల్పిస్తున్న సంఘటనలి కూడా ప్రతిపక్షాలను రెచ్చగొట్టేవిగా తయారయ్యాయి. ప్రతిపక్షాల పట్ల జగన్ దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారని చెప్పాలి. యువ గళం పాదయాత్రలో అడుగున నారా లోకేష్ పాదయాత్రకు అవరోధాలు కల్పించడం, ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలం పాటు పనిచేసిన ప్రతిపక్ష నేత టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రోడ్ షోలను జరగకుండా చూడాలని ప్రయత్నించడం, చంద్రబాబు ప్రసంగిస్తుండగా మైకు లాక్కోవాలని పోలీసులు ప్రయత్నించటం జగన్ అరాచకాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. అంతే కాకుండా మొన్నటికి మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా ఇందుకు మంచి ఉదాహరణగా పేర్కొనాలి.

## మోసపూరిత, దగాకోరు బడ్జెట్: అచ్చెన్నాయుడు



వైసీపీ ప్రభుత్వ బడ్జెట్ మోసపూరిత, దగాకోరు బడ్జెట్. కేటాయింపులకు, ఖర్చులకు ఎక్కడాపొంతనలేదు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్టే, భవిష్యత్ లో జగన్ కు ఉరితాడు అవుతుందని శాసనసభ్యుడు, టీడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు విమర్శించారు. గురువారం అసెంబ్లీ ప్రాంగణం వెలుపల విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "2.75లక్షలకోట్ల వైసీపీప్రభుత్వ బడ్జెట్ మొత్తండొల్లే. మోసపూరిత బడ్జెట్. దగాకోరు బడ్జెట్ తో మరోసారి జగన్ అండ్ కో ప్రజల్ని మోసగించడానికి సిద్ధమయ్యారు. ఆచరణలో సాధ్యంకాని గణాంకాలను బడ్జెట్లో ఆర్థికమంత్రి బుగ్గన వల్లేవేశారు. జగన్ పాలనలో ఏవర్గం ప్రజలు సంతోషంగాఉన్నారు? బీసీలకు 54కార్పొరేషన్లుపెట్టామని ఆర్థికమంత్రి చెబుతుంటే, ముఖ్య మంత్రి ఫక్కున నవ్వుతుంటే, శాసనసభ్యులు బల్లలుచరుస్తున్నారు. ప్రతికార్పొరేషన్ కు డబ్బులు కేటాయించినట్టుచెప్పారు. ప్రభుత్వంఏర్పాటుచేసిన 54కార్పొరేషన్లతో ఆయావర్గా ల్లోని యువతీ, యువకులకు ఒక్కరూపాయి అయినా స్వయంఉపాధి రుణం కేటాయించారా? ఒక్కకార్పొరేషన్‌కు పైసా నిధులివ్వవకుండా, బడ్జెట్లో మాత్రం నిధులిచ్చినట్టు అబద్ధాలుచెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 2.30లక్షల ప్రభుత్వఉద్యోగాలు భర్తీచేస్తానన్న జగన్ ఆ హామీని విస్మరించారు. సాగునీటిరంగానికి గతబడ్జెట్లో రూ.12వేలకోట్లు కేటాయిస్తున్నట్టు. చెప్పిన ప్రభుత్వం కేవలం రూ.4వేలకోట్లే ఖర్చుపెట్టింది. అలానే రోడ్లు, రహదారులకు రూ.9వేలకోట్లు కేటాయిస్తున్నట్టు చెప్పారు. ఒక్కపైసా ఖర్చుపెట్టిందిలేదు. వ్యవసాయరంగానికి రూ.15వేలకోట్లు అని చెప్పారు...ఖర్చుమాత్రం నామమాత్రమే. ఇవన్నీ ప్రశ్నిస్తుంటే ముఖ్యమంత్రికి కంపరంవచ్చింది. వెంటనేలేచి మమ్మల్ని బయటకు పంపాలని చెప్పారు. నేడు ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్టే, భవిష్యత్ లో జగన్ అతని మంత్రులకు ఉరితాడు అవుతుంది.

## తప్పుడు లెక్కలు, అంకెల గారడి: నిమ్మల



రూ.9లక్షలకోట్లలో సంక్షేమానికి రూ.లక్షా80వేలకోట్లు మాత్రమే ఖర్చుచేస్తే, మిగిలిన రూ.7.20లక్షలకోట్లు ఏమయ్యాయో ముఖ్యమంత్రి చెప్పాలి. ఆసొమ్మంతా జగన్ తాడేపల్లి నేలమాళిగల్లో దాచాడా? అని శాసనసభ్యుడు నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు. "బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అప్పులశాఖామంత్రిగానే సుప్రసిద్ధులు. ఆయన నేడుసభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ మోసపూరిత బడ్జెట్. బటన్ నొక్కి సంక్షేమం అమలుచేస్తున్నామని ముఖ్యమం త్రి చెబుతున్నారు. రూ.9లక్షలకోట్ల అప్పులభారం రాష్ట్రంపైవేసిన జగన్మోహన్ రెడ్డి, బటన్ నొక్కి ప్రజలకు రూ.లక్షా 80వేల కోట్లు అందించానన్నాడు. మిగిలిన రూ.7.20లక్షలకోట్లు ఎవరిజేబుల్లోకి వెళ్లాయో ముఖ్యమంత్రి చెప్పాలి. తాడేపల్లి నేలమాళిగల్లో దాచారా? అప్పుల్ని ఘనంగా చూపుతున్న బుగ్గన, నిధులకేటాయింపులు, ఖర్చుల్నిమాత్రం అథమంగా చూపు తున్నాడు. వ్యవసాయంలో ప్రభుత్వంచూపిన కేటాయింపులు, వాస్తవంలో రైతులకోసం ఖర్చు చేయడంలేదు. ఖర్చుచేస్తే రైతులవద్ద ధాన్యంకూడా ఎందుకుకొనలేకపోతున్నారు. కాలు వల్లోని మట్టినికూడా జగన్ ప్రభుత్వం నాలుగేళ్లలో తీయించలేదు. ప్రభుత్వ కేటాయింపులు అథమంగా ఉండబట్టే, పనులుచేయడానికి కాంట్రాక్టర్లు ఎవరూ రావడంలేదు. పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన మౌలికవసతులకల్పనలో జగన్ అతనిప్రభుత్వం ఘోరంగా విఫల మైంది కాబట్టే, పారిశ్రామికవేత్తలు రాష్ట్రంవైపు కన్నెత్తిచూడటంలేదు. రోడ్లు,రహదారులు బాగాలేకపోతే, రాష్ట్రానికి ఎవరువస్తారు. రోడ్లువూడ్చని జగన్ ప్రభుత్వం, రోడ్లసెస్సుపేరుతో వాహనదారుల్ని దోచుకుంటోంది. ఏపీలో ఏ అంటే అమరావతి.. పీ అంటే పోలవరం అనేలా చంద్రబాబు 2014-19మధ్యన రాష్ట్రాన్నిఅన్నిరంగాల్లో ముందుంచారు. డయాఫ్రమ్ వాల్ దె బ్బతింటే దాన్ని బాగుచేయడానికి రూ.2వేలకోట్లు కేటాయించలేని జగన్ రాష్ట్రరైతాంగాన్ని, వ్యవసాయాన్ని ఉద్ధరిస్తున్నానని చెప్పడం సిగ్గుచేటు. జలజీవన్ మిషన్ కింద ప్రతిఇంటికీ తాగునీరు అందించేందుకు కేంద్రప్రభుత్వం తనవాటాగా నిధులిస్తే, జగన్ ప్రభుత్వం తనవా టాకింద ఇవ్వాల్సిన నిధులుఇవ్వలేకపోయింది. దాంతో జలజీవన్ మిషన్ ప్రాజెక్ట్ ఏపీలో ఆ మలుకు నోచుకోలేదు. డ్రిప్ ఇరిగేషన్ కోసం కేంద్రప్రభుత్వం 90శాతం నిధులిస్తుంటే, రాష్ట్రవా టాగా 10శాతంనిధులివ్వలేక, జగన్ ఆపథకాన్నికూడా అటకెక్కించాడు. కేంద్ర ప్రభుత్వం ఇ చ్చే ఉచితబియ్యాన్నికూడా పేదలకు ఇవ్వకుండా అమ్ముకుంటున్న వ్యక్తి జగనే. వైసీపీ ప్రభుత్వ బడ్జెట్లలో కేటాయింపులు ఘనంగాఉంటే, ఖర్చులు సున్నాల్లో ఉంటున్నాయి."


## ఉత్తుత్తి సంక్షేమం పేరుతో మోసం: గోరంట్ల



ప్రతిపక్షసభ్యులకు మైక్ ఇవ్వడానికి ముఖ్యమంత్రికి ఎందుకంతభయమని శాసనసభ్యుడు గోరంట్ల బుచ్చయ్యచౌదరి ప్రశ్నించారు. "ఆర్థికక్రమశిక్షణలేని ఆర్థికమంత్రి బుగ్గన ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పూర్తిగా ఖండిస్తున్నాం. బడ్జెట్లో చేసిన కేటాయింపుల్లో ఎక్కడో ఒక10శాతం నిధులు ఖర్చుకాకుండా మిగిలిపోతుంటా యి. వైసీపీప్రభుత్వం ప్రవేశపెట్టిన 4బడ్జెట్లలో ఎక్కడా, ఎప్పుడూకేటాయింపులకు, ఖర్చు లకు పొంతనే లేకుండాపోయింది. ఇప్పుడు ప్రవేశపెట్టింది చిట్టచివరి బడ్జెట్. పరోక్ష, ప్రత్యక్ష అప్పుల లెక్కలు చెప్పమంటే నీళ్లు నములుతున్నారు. రాష్ట్ర జీడీపీ7శాతంకూడా దాటకపో తే, 14శాతం, 11శాతమని అప్పులకోసం పచ్చిఅబద్ధాలు చెప్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్ప టికే రూ.8లక్షల కోట్లకు పైగా అప్పులు చేసింది. రూ.2లక్షల కోట్లు సంక్షేమానికి ఖర్చుచేశామని డబ్బాలు కొడుతున్నారు. ఉత్తుత్తి బటన్ నొక్కుళ్లతో ప్రజల్ని మోసగిస్తున్నారు. ఒక సంవత్సరం ఎవరికైనా రూ.10వేల ఆర్థికసాయంచేస్తే, మరోఏడాది వారికి రూపాయిరాదు. ఇలా ఏటికేడు సంక్షేమపథకాల అర్హులకు కూడా అన్యాయంచేస్తున్నారు. ఉద్యోగ కల్పనలేదు.. ప రిశ్రమలకు రాయితీలు లేవు. విశాఖపట్నంలో సమ్మిట్ పేరుతో ఏదోసాధించినట్టు ఊదరగొ ట్టారు. కనీసం పరిశ్రమలకు ప్రభుత్వమిచ్చే రాయితీలుఏమిటో కూడాచెప్పలేకపోయారు. కేం ద్రప్రభుత్వ పథకాలకు కూడా రాయితీతాలూకా సొమ్ము ఇవ్వలేని దుస్థితికి జగన్ ప్రభుత్వం వచ్చింది. నాడు-నేడుపేరుతో విద్య, వైద్యరంగాల్ని నిర్వీర్యంచేశారు. ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించకపోవడంతో పేదలు సొంతడబ్బుతో వైద్యంచేయించుకోవాల్సిన దుస్థితికివచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు, పరికరాలకొరత. ఉద్యోగులకు జీతాలు, పింఛన్లు, ప్రావిడెంట్ ఫండ్లు ఏవీ ఇవ్వడంలేదు. వీటిపై తాముప్రశ్నిస్తే ముఖ్యమంత్రికికోపం. చట్టసభల్ని కూడా తనఇష్టా నుసారం నిర్వహించాలని జగన్ చూస్తున్నాడు. రాష్ట్రఆదాయమెంత..ఖర్చెంత అంటే బుగ్గన, జగన్ ఎవరూ సమాధానంచెప్పడంలేదు. నవరత్నాలపేరుతో ప్రజల్ని వంచిస్తూ, ఉత్తుత్తి సం క్షేమంతో రాష్ట్రాన్ని నాశనంచేశారు. ఇసుకపాలసీ పాలకులకు కాసులుకురిపిస్తోంది. ఇసుకపై, మద్యంపై ప్రభుత్వఖజానాకు వచ్చిన ఆదాయమెంతో జగన్ తక్షణమే శ్వేతపత్రం విడుదలచేయాలన్నారు.

# ప్రజావాణి

చైతన్యరథం
https://www.telugudesam.org/



“ రాష్ట్రంలో పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. కూలీలకు ఉపాధి లేదు. చిన్న, పెద్ద తేడా లేకుండా కంపెనీలన్నీ పారిపోవడమే తప్పితే చిన్న షెడ్డు కూడా పెట్టలేదు.అభివృద్ధి అటకెక్కటంతో సేవారంగం చతికిలబడింది. టీడిపి హయాంతో పోల్చితే తగ్గిన వృద్ధి. - దేవినేని ఉమా, మాజీ మంత్రి










బడ్జెట్ సమావేశాలకు అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మర్చి జగన్ కల కల ప్రజలు గిల గిల అనే నినాదం తో నిరసన తెలుపుతూ అసెంబ్లీ కి వెతున్న రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు గారు. నందమూరి బాలకృష్ణ గారు తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు. శాసన మండలి సభ్యులు.








చైతన్యరథం
https://www.telugudesam.org/

> బాల్టిక్ సముద్రంలో రెండు నార్డ్‌స్ట్రీమ్ పైపులైన్లను పేల్చివేసింది ఉక్రెయిన్ ప్రభుత్వంగానీ, ఉక్రెయిన్ వాసులుగానీ అయ్యివుండదు. విపరీతమైన లోతులో శక్తిమంతమైన పేలుడును సృష్టించాలంటే అధునాతన సాంకేతిక సత్తా ఉన్న నిపుణులవల్లే అవుతుంది.- వ్లాదిమిర్ పుతిన్, రష్యా అధ్యక్షుడు



# 'నోబెల్' శాంతికి ప్రధాన పోటీదారు మోదీ

## అన్ని అర్హతలున్నాయంటున్న కమిటీ

స్టాక్‌హెూమ్ - ఈసారి నోబెల్ శాంతి బహుమతికి భారత ప్రధాని నరేంద్ర మోదీ పోటీలో ఉంటారా అంటే ఇప్పటికి అవుననే సమాధానం లభిస్తోంది. శాంతి బహుమతికి ఆయన పేరును పరిశీలనకు నోబెల్ కమిటీ తీసుకుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ విషయాన్ని నోబెల్ కమిటీ డిప్యూటీ లీడర్ అస్లే టోయ్ చెప్పారు. భారత్‌ను సూపర్ పవర్ రూపొందించడంలో మోదీ చేస్తున్న కృషిని టోయ్ ప్రశంసించారు. తద్వారా భారత్‌ను శాంతికి వారసత్వంగా నిలిపేందుకు మోదీ ఎంతో శ్రమిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ 'ఇది యుద్ధయుగం' కాదని మోదీ మాటలు గుర్తుచేసుకుంటూ ఆయనలోని శాంతిప్రియుడు కనిపిస్తాడని వ్యాఖ్యలు వినిపిస్తున్న నేపథ్యంలో టోయ్ చేసిన ప్రకటన అత్యంత ప్రచారమవుతోంది. అలాగే జి-20 అధ్యక్ష బాధ్యతను నిర్వర్తించడంలో ఆయన చూపుతున్న శ్రద్ధాసక్తులు భారత్ పట్ల ప్రపంచంలో ఆసక్తి పెరుగుతోంది. ఇరుగుపొరుగు



దేశాలు ఆర్థిక రంగంలో ఒడిదుడుకులెదుర్కొంటూ కొన్ని దేశాలు దివాలా దిశలో పయనిస్తుండగా భారత్ మాత్రం ఆర్థిక స్థిరత్వంతో అభివృద్ధి దిశలో పయనిస్తోంది. అలాగే దాదాపు దివాలా తీసిన శ్రీలంకకు రుణ కల్పనలో భారత్ ఇచ్చిన హామీని అంతర్జాతీయం ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) పరిగణనలోకి తీసుకోవడం భారత్ ఆర్థిక ఉన్నతికి అద్దం పడుతోందని. అంతేగాక ఒకదేశానికి హామీ పడడం ద్వారా తన మానవతా దృక్పథాన్ని కూడా భారత్ వ్యక్తంచేసిందనే భావన ప్రపంచదేశాల్లో కలిగింది. ప్రపంచంలో భారత్ ప్రాముఖ్యాన్ని ఆయా దేశాలు గుర్తిస్తున్నాయి కాబట్టే ప్రపంచ ద్రవ్య మారకంగా డాలర్ స్థానంలో రూపాయిని ప్రవేశపెట్టేందుకు పలు దేశాలు ఉత్సాహం చూపుతున్నాయి. సామాజిక, ఆర్థిక, మానవతా రంగాల్లో భారత్ చూపుతున్న చొరవ మోదీకే దక్కుతుందనే భావన ప్రపంచవ్యాప్తంగా నెలకొనివుంది. అందుకే అస్లే టోజే 'శాంతి నోబెల్‌కు మోదీనే అతి పెద్ద పోటీదారు' అని! ఉక్రెయిన్ సంక్షోభంలో సానుకూల గమనికపై ప్రధాని మోదీ జోక్యం చేసుకుని అణ్వాయుధాలను ఉపయోగించకుండా రష్యాను హెచ్చరించారని, ప్రపంచంలో శాంతికి అత్యంత విశ్వసనీయుమైన వారిలో ప్రధాని మోదీ ఒకరని. ప్రపంచంలోని ప్రతి ఒక్క నాయకుడు శాంతి కోసం కృషి చేయాలని, మోదీ వంటి శక్తిమంతమైన నాయకుడికి అలా చేయగల సామర్థ్యం చాలా ఎక్కువని ఆయన శ్లాఘించారు. ప్రధాని మోదీ విధానాల వల్లనే భారత్ ధనిక-శక్తివంతమైన దేశంగా మారుతుందన్నారు. నోబెల్ శాంతి బహుమతి విజేతను నిర్ణయించే కమిటీ భారతదేశంలో ఉండటం గమనార్హం.

## తజికిస్థాన్‌లో ఐరాస కోఆర్డినేటర్ కే ఆర్ పార్వతి



ఐక్యరాజ్యసమితి: తజికస్థాన్‌లో ఐక్యరాజ్యసమితి కోఆర్డినేటర్‌గా భారత్‌కు చెందిన కవిల్‌మడం రామస్వామి పార్వతిని సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ నియమించారు. టర్కీ ఆఫ్ఘన్లలో ప్రపంచ ఆహార కార్యక్రమంలో కే.ఆర్ పార్వతి ప్రముఖ పాత్ర పోషించారు. పార్వతి నియామకాన్ని తజికిస్తాన్ ధ్రువీకరించడంతో బుధవారం తజికిస్తాన్‌లో రెసిడెంట్ కోఆర్డినేటర్‌గా కొత్త పదవిని స్వీకరించారు.

## డ్రోన్ కూల్చివేతకు మాస్కోపై వాషింగ్టన్ ఆగ్రహం

వాషింగ్టన్- అంతర్జాతీయ చట్టం అనుమతించే చోటు వరకు అమెరికా విమానం ఎగురుతుందని రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ బుధవారం స్పష్టం చేశారు. అమెరికన్ డ్రోన్‌ను రష్యా ఫైటర్ జెట్ కూల్చిన తరువాత జాగ్రత్తగా పనిచేయాలని ఆయన రష్యాను హెచ్చరించారు. నల్ల సముద్రం మీద మంగళవారం జరిగిన సంఘటన గురించి రష్యా రక్షణమంత్రి సెర్గీ షోయిగుతో ఫోన్‌లో మాట్లాడిన కొద్దిసేపటికే ఆస్టిన్ ఈ ప్రకటన చేశారు. ఇద్దరు రష్యన్ యోధులు మానవ రహిత యుఎస్ నిఘా డ్రోన్‌ను వేటాడారని, దాని ప్రొపెల్లర్‌ను పాడుచేసి కూల్చేశారని అమెరికా వాదిస్తోంది. ఇది పూర్తిగా నిర్లక్ష్యమని, సామర్థ్యరహితమని అమెరికా వ్యాఖ్యానించింది. అయితే వాషింగ్టన్ వాదనను మాస్కో తీవ్రంగా ఖండించింది. ఈ ప్రాంతంలో శత్రు విమానాలను వాషింగ్టన్ నిర్వహిస్తున్నట్లు ప్రత్యారోపణ చేసింది. దీనికి ప్రతిగా అంతర్జాతీయ చట్టాలు అనుమతించే ప్రదేశంలోనే తమ డ్రోన్ ఎగురుతోందని. సైనిక విమానాలను సురక్షిత, వృత్తిపర పద్ధతిలో నిర్వహించాల్సిన బాధ్యత రష్యాపూ ఉందని ఆస్టిన్ హితవు చెప్పారు.

## హాంకాంగ్ ఎయిర్‌పోర్టులో స్తంభించిన కంప్యూటర్ వ్యవస్థ

హాంగ్‌కాంగ్ విమానాశ్రయంలో కంప్యూటర్ దెబ్బతినడంతో వందలాది మంది ప్రయాణికులు ఇబ్బందులెదుర్కొన్నారు. విమానాశ్రయంలో అనేక వరుసల్లో చెక్ ఇన్ కోసం నమోదు అంతరాయం కారణంగా విమాన రాకపోకలు కూడా స్తంభించాయి. హాంగ్‌కాంగ్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయంలో వందలాది మంది ప్రయాణికులు గురవారం కంప్యూటర్ సేవలు విఫలమైన తర్వాత తీవ్ర అసౌకర్యానికి గురయ్యారని ప్రసార టీవీబి పేర్కొంది, ఫుటేజ్‌తో అనేక మంది ప్రజలు తమ లగేజీతో క్యూల్లో చిక్కుకుని ఉండడం కనిపించింది. కంప్యూటర్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు కృషిచేస్తున్నామని ఎయిర్‌పోర్ట్ అథారిటీ తెలిపింది.

## రేంజర్ల వెనకడుగు, పిటిఐ సంబరాలు

లాహెూర్ - అవినీతి కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ నివాసాన్ని చుట్టుముట్టిన రేంజర్ల తిరోగమనంతో పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పిటిఐ) కార్యకర్తల సంబరాలు మిన్నంటాయి. లాహెూర్‌లోని ఇమ్రాన్ ఇంటిని ఇస్లామాబాద్ నుంచి వచ్చిన పోలీసులు ఆ ఇంటిని మూసివేసేందుకు ప్రయత్నించారు. పోలీసుల చర్యల్ని అడుగడుగునా ఇమ్రాన్ మద్దతుదారులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. రెండువైపులా కనిపించిన మోహరింపులతో ఆ ప్రాంతమంతా యుద్ధభూమిని తలపింపజేసేలా ఉద్రిక్తతకు నిలయంగా మారింది. తరువాత అక్కడి నుంచి రేంజర్లు, పోలీసులు వెనుదిరగడంతో పిటిఐ కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఇమ్రాన్ అరెస్టుకు ప్రస్తుతం విరామమిచ్చినట్లేనని భావిస్తున్నారు. విదేశీ



ఆటగాళ్లతో జరుగుతున్న పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) 8 క్రికెట్ మ్యాచ్ ముగిసే వరకు జమాన్ పార్క్ నివాసం వద్దకు పోలీసులు ముందుకు వెళ్లరని జియో న్యూస్ పేర్కొంది. పోలీసులు, ఇతర భద్రతాధికారులు జమాన్ పార్క్‌ను విడిచిపెట్టడం కనిపించింది. ఖాన్ మద్దతుదారులు 'రేంజర్లను తరిమికొట్టామంటూ వేడుకలు జరుపుకున్నారు. వారి సంబరంలో గ్యాస్ మాస్క్ ధరించి తన నివాసం నుంచి బయటకు వచ్చి ఇమ్రాన్ కలిశారు.

## గార్సెట్టి నియామకంపై వాణిజ్యవేత్తల ఆశాభావం

వాషింగ్టన్ - భాగస్వామ్య ప్రజాస్వామ్య విలువల ఆధారంగా ఇరు దేశాలు తమ క్వాడ్ భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్న నేపథ్యంలో భారత్‌లో యుఎస్ రాయబారిగా ఎరిక్ గార్సెట్టి నియామకం పట్ల వ్యాపారవర్గాలు ఆశాభావంతో ఉన్నాయి. ఉన్నత విశ్వాస పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి కృషి చేస్తున్న తరుణంలో రెండుదేశాల ఆర్థిక పునరుద్ధరణలో కీలక లక్ష్యాలను సాధించడంలో ఇదెంతో సహాయకారి కాగలదని వారు అభిప్రాయపడుతున్నారు.
రెండు సంవత్సరాలకు పైగా జాప్యం తర్వాత మాజీ లాస్ ఏంజెల్స్ మేయర్‌ను పదవికి ధ్రువీకరించడానికి అమెరికా సెనేటర్లు బుధవారం ఓటు వేశారు. ఎరిక్‌కు భారతదేశం, భారతీయ ప్రజల పట్ల లోతైన అవగాహన ఉందని, తన పనిలో ఆయన అద్వితీయ ప్రతిభను కనబరుస్తారనడంలో సందేహం లేదని యుఎస్ ఇండియా స్ట్రాటజిక్ అండ్ పార్టనర్‌షిప్ ఫోరమ్ ప్రెసిడెంట్ ముఖేష్ అఘి అన్నారు.

## పొగాకు నియంత్రణలో బెంగళూరుకు గ్లోబల్ అవార్డు




న్యూయార్క్- నాన్ కమ్యూనికేబుల్ వ్యాధులు (ఎన్‌సీడీ), గాయాలు నివారించడంలో సాధించిన విజయాలకు గుర్తింపు పొందిన ఐదు ప్రపంచ నగరాల్లో బెంగళూరు ఒకటి. పొగాకు నియంత్రణలో భారతీయ టెక్ సిటీ ప్రయత్నాలకు ప్రముఖ గ్లోబల్ అవార్డు 150,000 డాలర్ల అవార్డును గెలుచుకుంది. ఉరుగ్వేలోని మాంటెవీడియోతో పాటు 2023 పార్టనర్‌షిప్ ఫర్ హెల్తీ సిటీస్ అవార్డుతో బెంగళూరును బుధవారం సత్కరించారు. నగరాలు వారి జనాభా ఆరోగ్యాన్ని సానుకూలంగా ప్రభావితం చేయడం, ఇతర అధికార పరిధిలో పునరావృతమయ్యే ఎన్‌సీడీ, గాయం నివారణ వైపు స్థిరమైన, శాశ్వతమైన పురోగతిని సాధించినందుకు బెంగళూరుకు ఈ గుర్తింపు లభించింది.


చైతన్యరథం

ట్విట్టర్‌కు పోటీగా ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా సరికొత్త సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌కు రూపునిస్తున్నది. ఇందుకు ఒక యాప్ అందుబాటులోకి తెచ్చేందుకు మెటా సిద్ధమైంది. ఈ మైక్రోబ్లాగింగ్ వేదిక వివరాలపై మెటా పూర్తి క్లారిటీ ఇవ్వలేదు.

https://www.telugudesam.org/

# క్లాడ్ వచ్చేస్తోంది..!

## చాట్‌జీపీటీకి పోటీగా ఓపెన్‌ఏఐ మాజీ ఉద్యోగుల ఆవిష్కరణ




చాట్‌జీపీటీకి దీటుగా ఓపెన్‌ఏఐ మాజీ ఉద్యోగులు మరో ఏఐ టూల్‌తో ముందుకొచ్చారు. చాట్‌జీపీటీకి పోటీగా వారు నూతన ఏఐ చాట్‌బాట్ క్లాడ్‌ను ప్రారంభించారు. క్లాడ్‌తో సులభంగా సంభాషించవచ్చని, ఎలాంటి హానికారక అవుట్‌పుట్స్ ఇచ్చే అవకాశం దీంతో చాలా తక్కువని కంపెనీ పేర్కొంది. తక్కువ శ్రమతో కోరుకున్న ఫలితాలను క్లాడ్‌తో సాధించవచ్చని తెలిపింది. చాట్‌జీపీటీకి ఇప్పటికే గూగుల్ బార్డ్ ఏఐ, మైక్రోసాఫ్ట్ బింగ్ వంటి ఏఐ టూల్స్ నుంచి పోటీ ఎదురవుతుండగా తాజాగా క్లాడ్ ఈ జాబితాలో చేరింది. చాట్‌జీపీటీ ఫంక్షన్స్ అన్నింటినీ క్లాడ్ కలిగిఉందని ప్రమోటర్లు చెబుతున్నారు.ఓపెన్‌ఏఐ ఉద్యోగులు అంథోర్పిక్ అనే కంపెనీగా ఏర్పడి క్లాడ్, క్లాడ్ ఇన్‌స్టంట్ అనే రెండు వేరియంట్లను అభివృద్ధి చేశారు. క్లాడ్ అత్యాధునిక టెక్నాలజీతో కూడిన హై పెర్ఫామెన్స్ మోడల్ అని కంపెనీ బ్లాగ్‌పోస్ట్‌లో పేర్కొంది. క్లాడ్ ఇన్‌స్టంట్ తేలికైన, తక్కువ ఖర్చుతో కూడిన అత్యంత వేగవంతమైన ఆప్షన్‌గా అభివర్ణించింది. రాబోయే వారాల్లో తాము మరిన్ని అప్‌డేట్స్‌ను ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపింది. ఈ సిస్టమ్స్‌ను తాము మరింత మెరుగ్గా పనిచేసేలా మరింత సహాయకారిగా, నిజాయితీతో కూడిన ఎలాంటి హాని తలపెట్టని ప్రోడక్ట్స్‌గా మలిచేందుకు నిరంతరం కృషి చేస్తామని కంపెనీ వెల్లడించింది. చాట్‌జీపీటీ కంటే క్లాడ్ మెరుగైన ఇంటరాక్టివ్, ఉత్తమమైన సంభాషణా సామర్థ్యాలను కలిగిఉందని తెలిపింది.

టెక్‌న్యూస్




### చాట్ జీపీటీ నుంచి కొత్త అప్‌డేట్

చాట్ జీపీటీలో యూజర్లకు కొత్త ఫీచర్ అందుబాటులోకి రాబోతున్నది. ఇప్పటికే చాట్‌జీపీటీ చాట్‌బోట్ ద్వారా డేటా తయారీ, చాటింగ్ వంటివి వచ్చాయి. తాజాగా టెక్ట్స్ నుంచి వీడియోలు, ఇమేజ్‌లను ఆవిష్కరించే ఫీచర్ త్వరలో అందుబాటులోకి రానున్నది. ఈ సంగతి మైక్రోసాఫ్ట్ జర్మనీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ అంద్రియాస్ బ్రౌన్ తెలిపారు. కొత్తగా డెవలప్ చేసిన ఫీచర్‌కు జీపీటీ-4 అని పేరు పెట్టారు. ఈ నెల నాలుగో తేదీన జరిగిన ఏఐ ఇన్ ఫోకస్-డిజిటల్ కిక్ అఫ్ అనే కార్యక్రమంలో ఈ అప్‌డేట్‌ను మైక్రోసాఫ్ట్ జర్మనీ చీఫ్‌టెక్నాలజీ ఆఫీసర్ అంద్రియాస్ బ్రౌన్ వెల్లడించారు. ఇప్పటి వరకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత రోబో లవ్ లెటర్లు రాయడం.. కవితలు రాయడం చేస్తున్నది. ఈ-మెయిల్స్ కూడా పంపుతున్నది. జోకులు కూడా పేలుస్తున్నది. ఇవి ఏఐ బేసిక్ శక్తి సామర్థ్యాలు.. కానీ చాట్ జీపీటీ చాట్‌బోట్ ఎంట్రీతో ఏఐ టూల్ శక్తి సామర్థ్యాలు మరింత పెరిగాయి.

'టెక్'కేర్



### గేమింగ్ కంపెనీ సీఈఓగా ఏఐ బాట్ నియామకం

చాట్‌జీపీటీ వంటి ఏఐ చాట్‌బాట్‌లు టెక్ ప్రపంచంలో పెను సంచలనం సృష్టిస్తున్నాయి. చాట్‌జీపీటీపై హాట్ డిబేట్ సాగుతుండగా హాంకాంగ్‌కు చెందిన గేమింగ్ కంపెనీ తమ సీఈఓగా ఏకంగా ఏఐ బాట్‌ను నియమించింది. నెట్‌డ్రాగన్ వెబ్‌సాఫ్ట్‌కు టాంగ్ యూ అనే ఏఐ బాట్‌ను సీఈఓగా కంపెనీ నియమించింది. కంపెనీ రాబడిని పెంచడంలో ఏఐ బాట్ సహకరించడం చర్చకు తావిస్తోంది. ఏఐ బాట్ సీఈఓగా కంపెనీ పగ్గాలు చేపట్టిన తర్వాత రాబడి పెరగడంతో పాటు స్టాక్ మార్కెట్ కూడా కొత్తపుంతలు తొక్కుతోంది.

# భారత్‌లోకి హెచ్‌పీ బడ్జెట్ ఫ్రెండ్లీ ల్యాప్‌టాప్



## స్పెషల్లీ విద్యార్థుల కోసమేనన్న హెచ్‌పీ.. దీని ధరెంతంటే?

ప్రముఖ టెక్ దిగ్గజం హెచ్‌పీ కళాశాల విద్యార్థుల కోసం బడ్జెట్ ఫ్రెండ్లీ స్పెషల్ ల్యాప్‌టాప్ అందుబాటులోకి తెచ్చింది. హెచ్‌పీ క్రోమ్‌బుక్ 15.6 పేరిట మంగళవారం మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. పాఠశాల, కళాశాల విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా స్టయిలిష్‌గా తీర్చిదిద్దినట్లు తెలిపింది. చదువు, కోర్సుల ట్రైనింగ్‌తోపాటు గేమింగ్‌కు కూడా ఈ ల్యాప్‌టాప్ సపోర్ట్‌గా నిలుస్తుందని పేర్కొంది. రెండు రంగుల్లో వినియోగదారులకు అందుబాటులో ఉంది. ఫారెస్ట్ టీల్, మినరల్ సిల్వర్ రంగుల్లో లభిస్తుంది. ఈ ల్యాప్‌టాప్‌ను రూ.28,999లకు సొంతం చేసుకోవచ్చు. ఆసక్తి గల యూజర్లు ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయొచ్చునని హెచ్‌పీ వెల్లడించింది. హెచ్‌పీ ఇండియా పర్సనల్ సిస్టమ్స్ సీనియర్ డైరెక్టర్ విక్రమ్ బేడీ స్పందిస్తూ.. 'ఇంటి వద్ద, తరగతి గదిలో చదువుకునే విద్యార్థులకు కనెక్టివిటీ, ప్రొడక్టివిటీ పెంచేందుకు వీలుగా మా న్యూ క్రోమ్‌బుక్ 15.6 ల్యాప్‌టాప్ డిజైన్ చేశాం. ఇది యువ విద్యార్థుల అవసరాలకు సూటబుల్‌గా, స్టయిలిష్‌గా ఉంటుంది' అని తెలిపారు.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

'సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ చెరగని ముద్ర వేశారు. సావిత్రి నటన అజరామరం. అందుకే ఆమె మహానటిగా అందరి గుండెల్లో నిలిచిపోయారు. ఎన్టీఆర్ అవార్డు అందుకునేందుకు సావిత్రి కుమార్తె చాముండేశ్వరి రావడం ఆనందంగా ఉంది. - బాలకృష్ణ





2

ఆస్కార్ వేడుక అనంతరం రాజమౌళి ఓ ప్రశ్నకి బదులిస్తూ... 'పురస్కారం ఉత్సాహాన్ని నింపింది. సీక్వెల్‌కి స్క్రిప్ట్ పనుల్ని స్పీడ్ పెంచేందుకు హెల్ప్ అవుతుంది' అన్నారు.



## 'శాకుంతలం' ప్రతిఒక్కరి హృదయాన్ని కదిలిస్తుంది

'శాకుంతలం' చిత్రం ప్రతి ఒక్కరి హృదయాల్ని కదిలించి వేస్తుందని, తన కెరీర్‌లో ఈ సినిమాకు ఎంతో ప్రత్యేకస్థానముందని చెప్పింది సమంత. తాజాగా ఈ చిత్రాన్ని వీక్షించిన సమంత తన ఆనందాన్ని సోషల్‌మీడియా ద్వారా పంచుకుంది. 'ఇప్పుడు ఈ సినిమా చూశాను. గుణశేఖర్ అద్భుత దృశ్యకావ్యంలా మలిచారు. గొప్ప భారతీయ ఇతిహాస గాథను అందంగా తెరపై తీసుకొచ్చారు. కుటుంబ ప్రేక్షకులు ఈ సినిమాలో భావోద్వేగాలతో సహానుభూతి చెందుతారు. అంతలా వారి హృదయాల్ని కదిలించి వేస్తుందీ చిత్రం' అని చెప్పింది. నిర్మాత నీలిమ గుణ మాట్లాడుతూ 'ఫస్ట్‌కాపీ సిద్ధమైంది. త్రీడీ సాంకేతికతతో విజువల్ వండర్‌గా తీర్చిదిద్దాం. ప్రతి ఫ్రేమ్ మంత్రముగ్ధుల్ని చేస్తుంది' అని తెలిపింది. దేవ్‌మోహన్, మోహన్‌బాబు, ప్రకాష్‌రాజ్, మధుబాల, గౌతమి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి మణిశర్మ సంగీతాన్నందించగా, సాయిమాధవ్ బుర్రా సంభాషలందించారు.



## 'నాటు నాటు' ప్రభంజనం.. గూగుల్ సెర్చ్‌లో రికార్డులు

ప్రస్తుతం ప్రపంచమంతా 'నాటు నాటు'తో మారుమోగిపోతుంది. ఈ పాటకు ఆస్కార్ అవార్డు ప్రకటించిన తర్వాత ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నెటిజన్లు దీని కోసం తెగ వెతికేసినట్లు తాజా అధ్యాయనంలో వెల్లడైంది. ఆస్కార్ ప్రకటించాక ఈ పాటను 10 రెట్లు అధికంగా వెతికినట్లు జపాన్‌కు చెందిన ఓ సంస్థ తన నివేదికలో పేర్కొంది. 1,105 శాతం సెర్చ్‌తో 'నాటు నాటు' రికార్డు సృష్టించిందని తెలిపింది. ఇక టిక్ టాక్‌లోనూ 'నాటు నాటు' ఓ రేంజ్‌లో ట్రెండ్‌ను క్రియేట్ చేసింది. ఏకంగా 52.6 మిలియన్ల వ్యూస్‌తో ట్రెండింగ్‌లో నిలిచింది. ఇక ఈ పాట విడుదలైన తర్వాత ఎన్నో రోజులు సోషల్‌మీడియాలో టాప్‌లో నిలిచిన విషయం తెలిసిందే. తాజాగా ఆస్కార్‌ను అందుకోవడంతో మరోసారి నెట్టింట వైరలవుతోంది.

# క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా తొలి వన్డే మ్యాచ్ మార్చి 17వ తేదీ నుంచి జరగనుంది.



## ప్లేఆఫ్స్‌లో బెర్త్ ఖరారు చేసుకున్న ముంబై ఇండియన్స్

మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో ముంబై ఇండియన్స్ జైత్రయాత్ర కొనసాగుతున్నది. తొలిసారి నిర్వహిస్తున్న లీగ్‌లో పరాజయం అన్నదే ఎరుగకుండా దూసుకెళ్తున్న హర్మన్‌ప్రీత్ సారథ్యంలోని ముంబై మంగళవారం జరిగిన పోరులో 55 పరుగుల తేడాతో గుజరాత్ జెయింట్స్‌ను చిత్తు చేసింది. లీగ్ దశలో ఆడిన ఐదు మ్యాచ్‌ల్లోనూ నెగ్గిన ముంబై ఇండియన్స్.. పది పాయింట్లతో పట్టికలో అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేసుకోవడంతో పాటు.. మరో మూడు మ్యాచ్‌లు మిగిలుండగానే ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకుంది.

### ఉమెన్ ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

ముంబై x యూపీ
(సా.7.30 నుంచి)

# టెస్ట్ నెంబర్-1 బౌలర్‌గా అశ్విన్

## అద్భుత ఇన్నింగ్స్‌తో దూసుకొచ్చిన విరాట్ కోహ్లీ




భారత - ఆస్ట్రేలియా మధ్య జరిగిన బోర్డర్ గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేసిన ఆటగాళ్లు ఐసీసీ ర్యాక్పింగ్ లో దూసుకెళ్లారు. ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ నెంబర్ వన్ బౌలర్‌గా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకున్నాడు. ఇంతకు ముందు జేమ్స్ అండర్సన్‌తో కలిసి అగ్రస్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. ఆసిస్‌తో జరిగిన సిరీస్‌లో 28 సగటుతో 25 వికెట్లు పడగొట్టి.. రవీంద్ర జడేజాతో కలిసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచాడు. దాంతో ర్యాకింగ్స్‌లో ఇంగ్లాండ్ క్రికెటర్ జేమ్స్ అండర్సన్‌ను వెనక్కి నెట్టి.. అగ్రస్థానాన్ని మరింత సుస్థిరం చేసుకున్నాడు. ఇక కంగారులతో జరిగిన చివరి టెస్టులో 186 పరుగులతో అద్భుత ఇన్నింగ్ ఆడిన విరాట్ కోహ్లి తన ర్యాకింగ్స్‌ను మెరుగుపరుచుకున్నాడు. ఏడు స్థానాలను మెరుగుపరుచుకొని 13వ స్థానానికి ఎగబాకాడు. దాదాపు 1205 రోజుల తర్వాత విరాట్ అద్భుతమైన ఇన్నింగ్స్‌ను ఆడి డబుల్ సెంచరీకి కొన్ని పరుగుల దూరంలో పెవిలియన్‌కు చేరాడు. బ్యాటర్ల ర్యాక్పింగ్స్‌లో భారత ఆటగాడు రిషబ్ పంత్ తొమ్మిదో స్థానంలో నిలువగా.. కెప్టెన్ రోహిత్ శర్మ 10వ స్థానంలో కొనసాగుతున్నాడు. ఇదే సిరీస్‌లో బ్యాటింగ్‌తో అద్భుత ప్రదర్శన చేసిన అక్షర్ పటేల్ బ్యాటింగ్ ర్యాకింగ్స్‌లో ఎనిమిది స్థానాలను మెరుగుపరుచుకొని 44వ స్థానానికి చేరాడు. అలాగే ఆల్ రౌండర్ల ర్యాకింగ్స్‌లో ఒక స్థానం ఎగబాకి నాలుగో స్థానానికి చేరాడు. ఆస్ట్రేలియాతో సిరీస్‌లో నాలుగు మ్యాచ్‌లు ఆడిన ఈ ఆల్‌రౌండర్ 264 పరుగులు సాధించాడు. టెస్టు బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియాకు చెందిన ఉస్మాన్ ఖవాజా రెండు స్థానాలు మెరుగుపడి ఏడో స్థానానికి చేరాడు. ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్ బ్యాట్స్‌మెన్ లిస్ట్‌లో 11 స్థానాలు ఎగబాకి 26వ ర్యాంక్‌కు చేరాడు. ట్రావిస్ హెడ్ 853 రేటింగ్ పాయింట్లతో టెస్ట్ బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో తన ఐదో స్థానాన్ని నిలబెట్టుకున్నాడు.

చైతన్యరథం

## క్షేత్ర స్థాయిలో టీడీపీ బలోపేతానికి కృషి:

### -నన్నూరి నర్సిరెడ్డి



తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు నన్నూరి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంపై గురువారం పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు, నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు, ముఖ్య నాయకులతో నర్సిరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేసేందుకు అధిష్టానం చేపట్టిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమాన్ని ఇంటింటికి తీసుకువెళ్లి ప్రజలను జాగృతపర్చాలన్నారు. అంతే కాకుండా పార్టీ సభ్యత్వ నమోదును ముమ్మరం చేయాలని, నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించేలా సభ్యత్వాలు నమోదు చేయించాలని ఆయన కోరారు. పార్టీ కార్యకర్తల్లో కొంత స్తబ్ధత నెలకొని ఉందని, అలాంటి వారిని గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. పాత వారిని కలుపుకుంటూనే కొత్త వారిని పార్టీలో చేర్చుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని నర్సిరెడ్డి కోరారు. పార్టీ కార్యకర్తలు, నాయకుల మధ్య దూరం పెరగకుండా వారిని సమన్వయ పర్చేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకు పార్లమెంట్ కమిటీతోపాటు మండల కమిటీలను ప్రకటించే విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకు వెళతానన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ పార్లమెంట్ కమిటీ పరిశీలకుడు వంచ శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్, మానకొండూరు, చొప్పదండి, వేములవాడ హుస్నాబాద్, సిరిసిల్ల నియోజకవర్గాల కో ఆర్డినేటర్‌లు కల్యాడపు ఆగయ్య, ఎడ్ల వెంకటయ్య, జంగం అంజయ్య, పులి రాంబాబు గౌడ్, బత్తిని శ్రీనివాస్, ఆవునూరి దయాకర్ రావు, రాష్ట్ర నాయకులు దామెర సత్యం, పర్లపల్లి రవీందర్, ఎర్రవెల్లి రవీందర్, సాయిల్ల రాజమల్లయ్య,పార్లమెంట్ నాయకులు సందబోయిన రాజేశం, లొంక భాస్కరశర్మ, దాసరి రామకృష్ణారెడ్డి, ఎనిమిల్ల కిషన్, తాటికొండ శేఖర్, ఎర్రవెల్లి వినీత్, గంగాధర కనుకయ్య, పిట్టల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి శ్రేణులు సమాయత్తం కావాలి

### టిటిడిపి వరంగల్ పరిశీలకుడు బండి పుల్లయ్య పిలుపు



తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర పరిశీలకులు బండి పుల్లయ్య పిలుపునిచ్చారు. వరంగల్‌లో గురువారం జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం, పార్లమెంటరీ స్థాయీ సమావేశంలో పుల్లయ్య ప్రసంగించారు. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ నియోజక వర్గాలలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం జరుగుతున్న తీరుపై సమీక్షించారు. అసెంబ్లీ కోఆర్డినేటర్లు,పార్టీ నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకొని తెలుగుదేశం లక్ష్యాలైన వార్డు, గ్రామ, మండల, డివిజన్, మున్సిపాల్టి, మున్సిపల్ కార్పొరేషన్ స్థాయిలలో పార్టీ సభ్యత్వాల నమోదును పెద్ద ఎత్తున చేపట్టి పార్టీ కమిటీలను పునర్నిర్మాణం చేసి పార్టీని బలోపేతం చేసేందుకు చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంటు పరిధిలోని పార్టీ ముఖ్య నాయకులు గట్టు ప్రసాద్ బాబు, నియోజకవర్గ సమన్వయ కర్తలు గన్నోజు శ్రీనివాసా చారి, యం.డి రహీమ్, చాడ మరియు, హనుమకొండ సాంబయ్య, విద్యాసాగర్,బాబా ఖాదర్ అలీ, చీలువేరు రవీందర్, శ్రీధర్, నాగవెల్లి సురేష్,ముంజ వెంకట్రాజం బైరపాక ప్రభాకర్,నల్లకుంట రవి కుమార్, కాగితాల జయశంకర్, వల్లేపు శ్రీనివాస్, ఈశ్వర చారి, చిదురాల రామన్న, రేగుల సదయ్య, హరిదాస్యం సురేష్, అనిల్, వరంగల్ పార్లమెంట్ పరిధిలోని పార్లమెంట్, మండల, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం లింగంపేట మండలంలో



భద్రాచలంలో



నల్గొండ నియోజకవర్గంలో



దుబ్బాక నియోజకవర్గంలో



బోధ్ నియోజకవర్గం ఇచ్చోడలో..



ముధోల్ నియోజకవర్గం లో



కొడంగల్ నియోజకవర్గం కోసిగి మండలంలో ..



వేములవాడ పట్టణంలో..



నారాయణపేట నియోజకవర్గం లో




చెన్నూర్ నియోజకవర్గం, మందమర్రి మున్సిపాలిటీలో



నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూరలో ..



జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గం వీర్లపల్లి మండలంలో..



ఖమ్మం నగరంలో...